సాక్షి 24|7
వికారాబాద్
సోమవారం 1-1-2018



నవాబుపేటలో ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

ఆట కెక్కాయి!

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీ'డల్'

- పీఈటీలు, పీడీలు లేక ప్రోత్సాహం కరువు
- ప్రైవేటు స్కూళ్లలో మైదానాలు నిల్
- అందని ద్రాక్షగా.. ఆటాపాటలు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు

చిన్నారులు, యువత ఆరోగ్యానికి ఆటలు ప్రధానం. ఆడీపాడే వయసులో ఆటలను నిర్లక్ష్యం చేస్తే వీరి మానసిక, శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపే అవకాశముందని చెబుతున్నారు నిపుణులు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు క్రీడలు అందని ద్రాక్షగా మారుతున్నాయి. ఆయా స్కూళ్లలో సరైన మైదానాలు లేకపోవడం, పీఈటీలు, పీడీ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఆటలు అటకెక్కాయి.

నవాబుపేట: ఆడుతూ పాడుతూ చదువుకుంటేనే పిల్లలకు ఆరోగ్యం, ఆనందం. పాట సంగతి దేవుడెరుగు కానీ.. పాఠశాలల్లో ఆటలు ఉంటాయనే విషయాన్నే మర్చిపోతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారి బాల్యం ర్యాంకుల వేటలో వసివాడిపోతోంది. క్రీడాభివృద్ధికి కోట్లాది రూపాయల

మిగతా 2వ పేజీలో



పీఈటీ లేరు.. గ్రౌండ్ లేదు

మాది నవాబుపేట పరిధిలోని నారెగూడ గ్రామం. స్థానిక ఉన్నత పాఠశాలలో గ్రౌండ్ చాలా చిన్నదిగా ఉంది. ఆటలు ఆడించడానికి పీఈటీ సార్ కూడా లేరు. దీంతో ఆటల్లో సత్తాచాటాలని ఉన్నా లాభం లేకుండా పోతోంది. ఈ పాఠశాలలో చదువుతున్నవారంతా క్రీడలకు దూరమవుతున్నారు. ఆట స్థలం, పీఈటీని కేటాయించాలి. – రాకేష్, పదో తరగతి

కొంగొత్త ఆశయాలతో..

నూతన సంవత్సరానికి స్వాగతం



- ❖ సంబరాల్లో మునిగితేలిన యువత
- ❖ కిటకిటలాడిన మద్యం, మాంసం దుకాణాలు
- ❖ కేక్‌లకు భలే డిమాండ్
- ❖ ఆలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. జిల్లా యువత, చిన్నారులు కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ప్రత్యేక వంటకాలు, మద్యం, మాసంతో అర్ధరాత్రి వరకూ విందులు నిర్వహించారు. బాణసంచా మోతలు.. డప్పుల దరువు నడుమ చిందులు వేశారు. కొత్త ఆశలు, కొంగొత్త ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టారు.

సాక్షి, వికారాబాద్:

కొత్త సంవత్సరం మొదటి రోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. ముఖ్యంగా యువతీ యువకులు ఇందుకోసం ఉత్సాహం చూపుతున్నారు. నూతన సంవత్సరం రావడానికి అరగంట ముందుగానే అంటే డిసెంబరు 31వతేదీ అర్ధరాత్రిన జిల్లాలోని పలు పట్టణాల్లో యువకులు రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. రాత్రి 2 గంటలవరకు సంబరాల్లో మునిగిపోయారు. పలు చోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెడుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. మిత్రులు, బంధువులు, దూరప్రాంతాల్లో ఉన్న కుటుంబీకులకు

మిగతా 2వ పేజీలో ▶

సాగు.. సంబురమే!



- ఇక నిరంతరం విద్యుత్ సరఫరా
- నేటి నుంచే జిల్లాలో అమలు
- రైతులకు కొత్త సంవత్సరం కానుక
- ఆటోమేటిక్ స్టార్టర్ల తొలగింపునకు చర్యలు
- భూగర్భ జలాలపై ప్రభావం?

వివరాలు 11లో ▶


ప్రాజెక్టు నీటిలో యువతుల హంగామా

జోరుగా.. హుషారుగా..

కోట్‌పల్లి ప్రాజెక్టు పర్యాటకులతో కళకళలాడింది. భారీగా తరలివచ్చిన యువతీయువకులు హుషారుగా గడిపారు

వివరాలు 16లో ▶

FOCUS

పట్టాలెక్కని పల్లె ప్రగతి

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్‌ఐజీపీ) పట్టా లెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

వివరాలు 7లో ▶

తెలంగాణ ప్రజల బతుకులు మారాలి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల రాజేందర్

మేడ్చల్‌రూరల్: కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల బతుకులు మారాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం మేడ్చల్ మండలం పూడూర్ గ్రామంలో రూ.10 లక్షల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న ముదిరాజ్ సంఘ భవనానికి మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సు.దీర్‌రెడ్డిలతో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర కానుకగా వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన కరెంట్‌ను అందిస్తున్నామన్నారు. బీడువారిన భూములన్నీ కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో సస్యశ్యామలం అయ్యే పరిస్థితులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు. ప్రజలు తమ శ్రమను, చెమటను గుళ్లు గోపురాల కోసం ఖర్చు చేయవద్దని మంత్రి సూచించారు. గ్రామ దేవతల గుళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.12లక్షలు ఇవ్వనుందని తెలిపారు. ముదిరాజ్ సంఘం భవనానికి ఎంపీ రూ.10లక్షలు ఇవ్వడం సంతోషకరమని, ఇంకా నిధులు అవసరమైతే తాను, ఎమ్మెల్యే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు ప్రసంగించారు. ఎంపీపీలు విజయలక్ష్మి, చంద్రశేఖర్‌యాదవ్, జెడ్పీటీసీ శైలజ, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ స్రవంతి వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రో హోమియోపతి ఉత్తమం

సాక్షి,హైదరాబాద్: ఎలక్ట్రో హోమియోపతి వైద్యంలో ఎటువంటి దుష్ఫలితాలు ఉండవని తెలంగాణ ఎలక్ట్రో హోమియోపతి కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ చెమన్ సింగ్ అన్నారు. ఆదివారం నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలోని కళా మందిరం ఆడిటోరియంలోఎలక్ట్రో హోమియో వైద్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెమన్ సింగ్ మాట్లాడుతూ... ఎలక్ట్రో హోమియో వైద్యం అనేక రోగాలకు విముక్తిని కల్పిస్తుందన్నారు. దేశంలో ఈ వైద్యంపై ఎలాంటి నిషేధం లేదన్నారు.

ఆటకెక్కాయి!

▶ మొదటి పేజీ తరువాయి

నిధులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం పాఠశాలల్లో ఇందుకు అవసరమైన ఏర్పాట్లు కల్పించడంలో మాత్రం విఫలమవుతోందనే విమర్శలున్నాయి. పీఈటీలు, నిధుల కొరత సర్కారీ బడులను వేధిస్తుంటే.. ప్రైవేటు స్కూళ్లకు మైదానాలే కరువయ్యాయి. పైకా (పంచాయతీ యువ ఖేల్ కూద్ అభియాన్), రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఏటా కోట్లాది నిధులు విడుదల చేస్తున్నా వీటిని క్రీడాభివృద్ధికి వెచ్చించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో ...

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చాలా వరకు క్రీడా మైదానాలు సరిగ్గా లేవు. నవాబుపేట మండలంలోని 11 ఉన్నత, 5 ప్రాథమికోన్నత, 25 ప్రాథమిక పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 4,700 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీటిలో కేవలం ఎల్లకొండ, నవాబుపేట, మహ్మదాన్‌పల్లి, పులుమామిడి, గంగ్యాడ, మీనపల్లికలాన్, ఎక్‌మామిడి, చించల్‌పేట, ముబారక్‌పూర్ తదితర గ్రామాల్లోనే మాత్రమే మామూలు సదుపాయాలతో మైదాలు ఉన్నాయి. చించల్‌పేట, ఎల్లకొండ, నవాబుపేట, పులుమామిడి, చించల్‌పేట పాఠశాలలకు పీఈటీలు ఉన్నారు. మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మైదానాలతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. దీంతో సర్కారీ పాఠశాలల్లో చదువుకునే పేదవర్గాల పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు.

ప్రైవేటు స్కూళ్లలో..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలకు తప్పనిసరిగా క్రీడామైదానాలు ఉండాలి. మండలంలో 4 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. నబాబుపేటలోని రెండు స్కూళ్లకు మినహా మిగిలిన ఐదు పాఠశాలల్లో మైదానాలు లేవు. విద్యార్థులకు ప్రత్యేకించి మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేవు. దీనిపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

చదువే ఎజెండా..

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రధానంగా ప్రైవేటు పాఠశాలల్లో ఎంతసేపూ చదువే ఎజెండాగా విద్యార్థుల మెదళ్లను తొలిచేస్తున్నారు. క్రీడలకు ఏమాత్రం ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పాఠశాలలకు విశాలమైన మైదాన వసతులు కల్పించి, పీఈటీలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల సిబ్బంది కోరుతున్నారు.

కొంగొత్త ఆశయాలతో..

▶ మొదటి పేజీ తరువాయి

హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఫోన్‌లలో శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు శుభాకాంక్షలు చెప్పడానికి ప్రజలు పోటీపడటంతో చాలాసేపు ఫోన్లు ఎంగేజ్ అంటూ సమాధానమిచ్చాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018ను స్వాగతించేందుకు వినూత్న ఏర్పాట్లు చేసుకున్నారు. జనవరి 1ని పురస్కరించుకొని కేక్‌లకు భలే డిమాండ్ పెరిగింది. పలువురు వ్యాపారులు కేక్‌లు కొనుగోలు చేసిన వారికి కూల్‌డ్రింక్స్ బాటిల్స్ ఉచితంగా అందించారు. చివరి రోజున మద్యం, మాసం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. సాయంత్రం నుంచి మూసేసే వరకూ వైన్‌షాపులు అమ్మకాలతో కిటకిటలాడాయి.

పోలీసు నిఘా..

నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ, అశ్లీల సంఘటనలకు చోటు లేకుండా ఉండేందుకు ఎస్పీ అన్నపూర్ణ ఏర్పాట్లు పూర్తి చేశారు. న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించేందుకు ముందుగానే పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. రాత్రి 8 గంటలనుంచి జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌తో పాటు అన్ని మండల కేంద్రాల్లో పోలీసులు గస్తీ నిర్వహించారు. ముఖ్యంగా ఫాంహౌస్‌లు, రిసార్ట్స్‌లపై నిఘా పెట్టారు. ప్రధాన రోడ్లపై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

ఆలయాల వద్ద ఏర్పాట్లు...

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద సోమవారం రద్దీ ఉంటుందనే కారణంతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని ఆలయాల వద్ద ఏర్పాట్లు చేశారు.

ముఖ్యంగా అనంతగిరిలోని పద్మనాభస్వామి ఆలయం, బుగ్గరామేశ్వరాలయం తో పాటు పలు నియోజకవర్గాల్లోని ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలుచోట్ల ఉచితంగా ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, మంచినీటి సరఫరా, తదితర వసతులపై దృష్టిసారించారు.

ఆధునిక సౌకర్యాలతో ఉత్తమ వైద్యం



కోటి ఆశలతో..కొంగొత్త ఆశయాలతో ముందుకు సాగాలని ప్రభుత్వ ఆస్పత్రులు భావిస్తున్నాయి. గతాన్ని నెమరు వేసుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నాయి. వైద్యరంగంలో అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2017కు గుడ్ బై చెప్పుతూ.. కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాయి. మరికొద్ది గంటల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ తెలంగాణ వైద్య విద్యా సంచాలకులు సహా ఉస్మానియా, గాంధీ జనరల్ ఆస్పత్రుల సూపరింటెండెంట్లు లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

– సాక్షి, హైదరాబాద్

ఆరు మాడ్యులర్ థియేటర్ల ఏర్పాటే లక్ష్యం





కొత్త సంవత్సరంలో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించి గాంధీ ప్రతిష్టను మరింత పెంచాలని లక్ష్యంగా నిర్ణయించాం. ఇందులో భాగంగా జనవరి 20ప సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించాలని సంకల్పించాం. కాలేయ మార్పిడి చికిత్సలతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో ఆరు మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను అందుబాటులోకి తీసుకొస్తాం. గాంధీ ఆస్పత్రిని ట్రామాకేర్ నోడల్ సెంటర్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. హార్ట్, పాంక్రియాస్ మార్పిడి చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన వసతులను అందుబాటులోకి తెస్తాం. ఖాళీ పోస్టులను భర్తీ చేసి ఆస్పత్రిలో మానవ వనరుల కొరతను పూర్తిగా తీర్చుతాం.

– డాక్టర్ శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్, గాంధీ ఆస్పత్రి

టీచింగ్ ఆస్పత్రుల్లో పడకల పెంపే లక్ష్యం



సిద్దిపేట మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభించాలి. నల్లగొండ, సూర్యాపేట కొత్త వైద్య కళాశాలకు ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభిస్తాం. గాంధీ ఆస్పత్రిలో మరింత నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తాం. అవయవ మార్పిడి కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. 8000 పడకలను 12000 పెంచాలని నిర్ణయించాం. అదనంగా 4000 పడకలు అందుబాటులోకి వస్తాయి.

– డాక్టర్ రమేష్‌రెడ్డి, వైద్య విద్యా సంచాలకుడు

పారిశుద్ధ్యం మెరుగే ప్రథమ కర్తవ్యం



ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో క్యాజువాలిటీని పూర్తిగా ఆధునీకరించి అందుబాటులోకి తెస్తాం. రూ.8కోట్లతో అత్యాదునిక వైద్య పరికరాలు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పారిశుద్ధ్యం మెరుగు పర్చడమే ప్రథమ కర్తవ్యం. ఓపీ, ఐపీ వార్డులు సహా అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచి, ఇన్‌ఫెక్షన్ రేటును తగ్గిస్తాం. సీసీ కెమెరాలను అ మర్చి, నిఘాను మరింత పటిష్టపరుస్తాం. కొత్త భవనం ప్రతిపాదనలను వేగవంతం చేస్తాం.

– డాక్టర్ నాగేందర్, సూపరింటెండెంట్, ఉస్మానియా ఆస్పత్రి



మలుపులో మాటేసిన మృత్యువు

మలుపులో మృత్యువు మాటేసింది. బైకుపై వస్తున్న అన్నదమ్ములను ఇద్దరిని బలితీసుకుంది. వాహనం అదుపుతప్పడంతో కిందపడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణంపాలయ్యారు. అందరి ఇళ్లల్లో కొత్త సంవత్సరం ఆనందం వెల్లివిరయగా ఆ ఇంట్లో మాత్రం తీరని విషాదం చోటుచేసుకుంది. వివాహమై ఎనిమిది నెలలకే ఆమె భర్త మృతిచెందడంతో గుండెలుబాదుకుంటూ రోదించిన తీరు హృదయ విదారకం. ఇద్దరు కుమారులను పోగొట్టుకున్న ఆ తండ్రి 'దేవుడా ఎంత పనిజేస్తివి..' అంటూ రోదించిన తీరు స్థానికులకు కంటతడి తెప్పించింది. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని కౌకుంట్ల సమీపంలో చోటుచేసుకుంది

-చేవెళ్ల




అన్నదమ్ముల మృతదేహాలు

- బైకు అదుపుతప్పి ఇద్దరు అన్నదమ్ముల మృతి
- చేవెళ్ల మండలం కౌకుంట్ల సమీపంలో ఘటన
- మీర్జాగూడెంలో కమ్ముకున్న విషాదం

మృతుల కుటుంబీకులు, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలంలోని మీర్జాగూడకు చెందిన ఆవుల స్వామికి కుమారులు రాజేశ్ (24), విజయ్‌కుమార్(22) ఉన్నారు. కుటుంబమంతా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రాజేశ్ గతేడాది ఫిబ్రవరి 2న వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చించల్‌పేట్‌కు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే, శనివారం రాత్రి చించల్‌పేట్‌లో ఓ చిన్న సమస్య ఉందని, పరిష్కరించేందుకు రావాలని బావమరిది ఫోన్ చేయటంతో రాజేశ్ తన తమ్ముడు విజయ్‌కుమార్‌ను తీసుకొని బైకుపై అక్కడికి వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని అదే రాత్రి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. అప్పటికే అర్ధరాత్రి కావడం, చీకటిగా ఉండటంతో మార్గ మధ్యలోని మండల పరిధిలోని కౌకుంట్ల సమీపంలో ఉన్న రోడ్డు మలుపులో వీరి బైక్ ఆదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు రాజేశ్, విజయ్‌కుమార్ ఎగిరి మలుపు వద్ద ఉన్న కల్వర్టులో పడిపోయారు. తీవ్రంగా గాయపడిన వారిని కొద్దిసేపటి వరకు ఎవరూ గమనించ లేదు. అటుగా వెళ్లిన వాహనదారులు గమనించి సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అప్పటికే అన్నదమ్ములు ఇద్దరూ దుర్మరణం చెందారు. దీంతో వెంటనే కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. అయితే, మూడేళ్ల క్రితమే మృతుల తల్లి సైతం రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడింది. ప్రస్తుతం ఇద్దరు కొడుకులు కూడా మృతి చెందటంతో స్వామి రోదించిన తీరు హృదయ విదారకం. కోటి ఆశలతో మెట్టినింట కాలుపెట్టిన యువతికి వివాహమైన ఎనిమిది నెలలకే తీరని దుఃఖం మిగిలింది. భర్త మృతితో ఆమె రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



రాజేశ్, విజయ్‌కుమార్ (ఫైల్)

నకిలీ చెక్కుతో నగదు బదిలీకి యత్నం

నిందితుల రిమాండ్

ఉప్పల్: నకిలీ చెక్కుతో భారీ మొత్తంలో నగదు బదిలీ చేసేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. డీసీపీ ఉమామహేశ్వరశర్మ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ ఖాజీపేటకు చెందిన కోలాతరాక్ దుర్గా గోపీనాథ్ హెటెక్ సిటీ జెన్‌ప్యాక్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తూ కూకట్‌పల్లి ఎంఐజీ కాలనీలో ఉంటున్నాడు. అతను హన్మకొండ ప్రాంతానికి చెందిన కల్లా సంపత్‌కుమార్, పెద్దిరాజు శ్రీనివాసరాజు, మరో ఐదుగురితో కలిసి డిసెంబర్ 28న హబ్సిగూడ ఐసీఐసీఐ బ్యాంకు వెళ్లి చెక్కు (నెంబర్–710199) ఇచ్చి రూ.8 కోట్లను బెంగుళూరుకు చెందిన హెర్బల్ లైఫ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఖాతా నుండి సీహెచ్.శ్యామ్‌సుందర్ అకౌంట్ నెంబర్ (004705003435)కు ట్రాన్స్‌ఫర్ చేయాల్సిందిగా డిపాజిట్ స్లిప్ రాసి చెక్కుతో సహా అందచేశారు. దీనిపై అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది సదరు కంపెనీకి చెందిన అకౌంట్ దారునికి ఫోన్ చేసి చెక్కు నకిలీది తెలుసుకున్నారు. బ్యాంకు మేనేజర్ శ్యామ్‌కుమార్ నాచారం పోలీసులకు సమాచారం అందించాడు. ఈ లోగా నిందితుల్లో ఆరుగురు పారిపోగా పామిరెడ్డి రవికృష్ణ పోలీసులకు చిక్కాడు. సురేష్, శ్యామ్‌సుందర్, వీరేష్, సంపత్‌కుమార్, రవిభవానీ యాదవ్, శ్రావణ్‌కుమార్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరి నుంచి నకిలీ చెక్కును స్వాధీనం చేసుకున్నారు. హెర్బల్ లైఫ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి గతంలో కూడా నగదు డ్రా చేసిన సంఘటనలు ఉన్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఏసీపీ సందీప్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

కుంటలో పడి వ్యక్తి గల్లంతు



ప్రమాదానికి కారణమైన కుంట

దోమ(పరిగి): ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కుంటలో పడి గల్లంతయ్యాడు. ఈ సంఘటన మండల పరిధిలోని మోత్కూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బైండ్ల యాదయ్య(40) అదే గ్రామంలో ఒక వ్యక్తి మృతి చెందగా అంత్యక్రియలకు వెళ్లాడు. గ్రామంలోని పర్మటి కుంట వద్దకు రాగానే మద్యం మత్తులో ఉన్న యాదయ్య ప్రమాదవశాత్తు కుంటలో పడిపోయాడు. రెండుమూడు సార్లు పైకి లేచిన ఆయన గల్లంతయ్యాడు. స్థానికులు ఆయన కోసం గాలించినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే చీకటి పడడంతో ఆచూకీ లభించ లేదు. అయితే, నాలుగు సంవత్సరాల క్రితం యాదయ్య భార్య మృతి చెందింది. ఆయన ఇద్దరు కూతుర్లు బంధువుల వద్ద ఉండి చదువుకుంటున్నారని స్థానికులు తెలిపారు.

ప్రభుత్వ జోక్యంతోనే సైన్స్ కాంగ్రెస్ తరలింపు

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతోనే ఓయూలో జరగాల్సిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ తరలిపోయిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కళాశాల న్యూసెమినార్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీవీవీ, డీఎస్‌యూ, టీవీఎస్, ఎంఎస్‌వో, టీఎస్‌యూ, దంసా, ఎంఎస్ఎఫ్, సీఎంఎస్ ఓయూఆర్ఎస్ సంఘాల ఆధ్వర్యంలో సైన్స్ కాంగ్రెస్ తరలింపు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. లింగ్విస్టిక్స్ అధ్యాపకులు అన్సారీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వర్‌రావు, ప్రొ.పద్మజషా, డాక్టర్ కాశీం తదితరులు మాట్లాడుతూ ఓయూలో నిర్వహించతలపెట్టిన సైన్స్ కాంగ్రెస్ తరలి వెళ్లడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ హస్తముందన్నారు. ప్రభుత్వం వర్సిటీలలో మితిమీరిన జోక్యం చేసుకుంటూ స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తోందని ఆరోపించారు.



మాట్లాడుతున్న డాక్టర్ కాశీం

సినీ నటుడి ఇంట్లో చోరీ

హైదరాబాద్: తాను ఇంట్లో లేని సమయంలో తన భార్యనంటూ చెప్పుకుని అపార్ట్‌మెంట్‌లోకి వచ్చిన ఓ మహిళ తన ఫ్లాట్‌లోని నగదుతో పాటు ఖరీదైన సామాన్లు, బంగారు నగలు ఎత్తుకెళ్లిందని సినీ నటుడు ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతపురం జిల్లాకు చెందిన సినీ నటుడు విజయ్‌శెట్టి పారామౌంట్‌కాలనీ ఫాతిమా ప్లాజాలో అద్దెకు ఉండేవాడు. అతను లేని సమయంలో అతడి మేనల్లుడు చంద్రశేఖర్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నాడు. నాలుగు నెలల నుంచి అద్దె చెల్లించడం లేదంటూ ఇంటి యజమాని పూర్ణచందర్‌రెడ్డి ఆగస్టులో ఫ్లాట్ తాళాలు తీసుకున్నాడు. ఇదే విషయాన్ని విజయ్‌శెట్టికి చెప్పగా వెంటనే తాళాలు వెనక్కి తీసుకోవాలని చెప్పాడు. కొద్ది రోజుల క్రితం ఇంటికి వెళ్లిన చంద్రశేఖర్‌ను అక్కడే ఉన్న మంజుల అనే మహిళ తాను విజయ్ భార్యనని తాళాలు ఇచ్చేది లేదంటూ పంపించేసింది. తర్వాత ఇంట్లోని డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు, ఏసీలు, రూ.2.80 లక్షల నగదుతో పాటు ఇంట్లోని ఫర్నీచర్ తన అనుమతి లేకుండా తీసుకెళ్లిందని వాటిని తిరిగి ఇవ్వడం లేదంటూ విజయ్‌శెట్టి ఫిర్యాదు చేశాడు. పోలీసులు పూర్ణచందర్‌రెడ్డి, మంజులపై కేసు నమోదు చేసి వారి కోసం గాలింపు చేపట్టారు.

రౌడీషీటర్ అరెస్టు



నిందితుడు పర్వేజ్

ఇబ్రహీంపట్నం: దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఓ రౌడీషీటర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇబ్రహీంపట్నం సీఐ స్వామి కథనం ప్రకారం.. పట్టణంలో నివాసముండే ఎంఏ పర్వేజ్(32) పలువురిని బెదిరిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. స్థానికంగా దుర్గా భవానీ, సుచిర బార్ అండ్ రెస్టారెంట్స్‌లోకి శనివారం అక్రమంగా ప్రవేశించి కౌంటర్‌ను ధ్వంసం చేశాడు. దీంతోపాటు గత నెల 5న స్థానికంగా మహాలక్ష్మీ దుస్తుల దుకాణంలోనూ కౌంటర్ ధ్వంసం చేసి భయాందోళన సృష్టించాడు. ఈమేరకు బాధితుల ఫిర్యాదు మేరకు ఆదివారం రౌడీషీటర్ పర్వేజ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

చెట్టును ఢీకొని డీసీఎం బోల్తా

వాహనంలో తరలిస్తున్న వెయ్యి కోళ్లు మృతి



ప్రమాదానికి గురైన డీసీఎం

ఇబ్రహీంపట్నం: అదుపు తప్పిన డీసీఎం చెట్టును ఢీకొని బోల్తాపడడంతో వాహనంలో తరలిస్తున్న దాదాపు వెయ్యి కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ సంఘటన ఇబ్రహీంపట్నంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆరుట్ల నుంచి కోళ్లలోడ్‌తో వస్తున్న డీసీఎం వ్యాన్ స్థానిక మంచాల రోడ్డులో ఓ మనిషిని తప్పించపోయి అదుపుతప్పి పక్కనే ఉన్న ఓ చెట్టును వేగంగా ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న సుమారు వెయ్యి కోళ్లు మృత్యువాత పడ్డాయి. అయితే, ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ స్వామి తెలిపారు.

10మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న పోలీసులు

కడ్తాల్(ఆమనగల్లు): మండల కేంద్రంలోని శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి పదిమందిపై కేసులు నమోదు చేశారు. దీంతోపాటు నిబంధనలు పాటించని పలువురు వాహనదారులకు జరిమానా విధించినట్లు ఎస్ఐ సుందరయ్య తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో ఏఎస్ఐ సీతారాంరెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.8°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రెవెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా



వేరుశనగలో ధాతు లోపాలు



రుద్రాంలో సాగు చేస్తున్న వేరుశనగ పంట

- నివారణ చర్యలు తీసుకోవాలి
- లేదంటే దిగుబడిపై ప్రభావం
- రైతులకు ఏఓ సంయుక్త సూచనలు

షాబాద్(చేవెళ్ల):

ప్రస్తుతం రైతులు వేల ఎకరాల్లో రబీ పంటగా వేరుశనగను సాగు చేస్తున్నారు. బావులు, బోర్ల కింద పండిస్తున్నారు. అయితే, చాలా ప్రాంతాల్లో భూమిలో జింక్, ఇనుము ధాతువుల లోపాలు కనిపిస్తున్నాయి. ఈమేరకు రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఏఓ సంయుక్త తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.

జింక్ లోపానికి కారణాలు

భాస్వరం ఎరువు ఎక్కువైనప్పుడు ఉదజని సూచిక 7.0 శాతం దాటడమే కాకుండా భూమిలో మెగ్నీషియం అధిక మోతాదులో ఉన్నప్పుడు వేరుశనగ పంటలో జింక్ లోపం ఏర్పడుతుంది. ఈ మొక్కల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడి ఆకులు, కొమ్మలు చిన్నవిగా మారితే జింక్ లోపం ఉన్నట్లు భావించాలి.

ఇనుము ధాతువు..

ఇనుము ధాతువు లోపం ఏర్పడినప్పుడు ఆకుల ఈనెలు పచ్చగా ఉండి మిగిలిన భాగాలు పసుపు పచ్చ రంగులోకి మారుతాయి. దీని వల్ల కిరణజన్య సంయోగక్రియ సరిగా జరగదు.



సంయుక్త, వ్యవసాయాధికారి

నివారణ చర్యలు..

రెండు గ్రాముల ఫెర్రీ సల్ఫేట్ లేదా అన్నభేది, 10 గ్రాముల యూరియా ఒక లీటర్ నీటిలో కలిపి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. దీంతోపాటు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే దిగుబడి తగ్గకుండా చూసుకోవచ్చు.

జింక్‌లోపం నివారణ ఇలా..

జింక్ లోపం నివారణకు ఎకరానికి 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను మూడు పంటలకు ఓ సారి భూమిలో వేసుకోవాల్సి ఉంటుంది. పంట దశలో లోపం కనిపిస్తే 2 గ్రాముల జింక్‌ను లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. దీంతోపాటు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ సంయుక్త సూచించారు.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
170	190

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.



భక్తిశ్రద్ధలతో మహాయజ్ఞం



భక్తులకు దివ్య సందేశం ఇస్తున్న సాయికుమార్ బాబా

మేడ్చల్ రూరల్: మండలంలోని కండ్లకోయ పరిధిలోని సాయి గీతా ఆశ్రమంలో ఆదివారం సర్వదోష నివారణ మహాయజ్ఞం (సామూహికంగా కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమం) భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు సాయికుమార్ బాబా దివ్య సందేశం అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ బాబా మాట్లాడుతూ.. కొబ్బరికాయను ప్రతి ఒక్కరూ కొడతారు కానీ దాని విశిష్టత తెలిపేందుకే తాను సామూహిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమంలోని 540 వృక్షాల మధ్య టెంకాయలు కొట్టడంతో కల్పవృక్ష ఫలం అందుతుందని, మనిషిలో ఉన్న భారాలు మాయమై ఫలాలు సిద్ధిస్తాయని వివరించారు. అనంతరం భక్తులు సామూహికంగా కొబ్బరికాయలు కొట్టారు


సర్వదోష నివారణ మహాయజ్ఞంలో ఎంపీలు బండారు దత్తాత్రేయ, మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు చినంగి వెంకటేశం తదితర ప్రముఖులు టెంకాయలు కొట్టారు.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సాక్షి మన వికారాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018

మూడేళ్లైనా ముడిపడదా?

- అసంపూర్తిగా భవన నిర్మాణం
- బీరోల్ పశు వైద్య ఉప కేంద్రం తీరు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని బీరోల్‌లో మూడేళ్లుగా పశు వైద్య ఉపకేంద్ర నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీంతో స్థానికంగా పశువులకు వైద్యం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పక్కా భవన నిర్మాణం కోసం మూడేళ్ల కిందట రూ.7 లక్షల నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు స్లాబ్ వరకు పనులు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నా, వాటిని పట్టించుకోవడంలేదు. స్టోన్స్, కలరింగ్, తలుపులు, కిటికీలు బిగించనేలేదు. విద్యుత్ మీటరు కూడా పెట్టించలేదు. పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నే పనులు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప కేంద్రం పూర్తి కాకపోవడంతో గ్రామం లోని పశువులకు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో చేసేదేంలేక పంచాయతీ భవనంలో పశువులకు వైద్యం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



బీరోల్‌లో అసంపూర్తిగా పశు వైద్య ఉప కేంద్రం

వెంటనే పూర్తి చేయాలి

పశు వైద్య ఉపకేంద్రం భవనం కోసం నిధులు మంజూరైనా ఎలాంటి ప్రయోజనంలేదు. మూడేళ్లుగా పూర్తి చేయకపోవడం విచారకరం. ఫర్నిచర్ ఇతర వసతుల కోసం అదనంగా మరో రూ1.60 లక్షలు కావాల్సి వచ్చాయి. ఎక్కడా వాటిని కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి. భవన నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలి.



– తలారి రాజు, ఉప సర్పంచ్, బీరోల్

జోరుగా కేకుల విక్రయాలు



కేక్‌లను విక్రయిస్తున్న వ్యాపారి

ధారూరు: నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో కేక్‌లు, క్యాడిల్స్, ఇతర సామగ్రిని వ్యాపారులు ఆదివారం భారీగా విక్రయించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు, మహిళలు వేడుకల కోసం వీటిని కొనుగోలు చేశారు. గతేడాది వరకు ధారూరులో కేక్‌ల విక్రయాలు లేవు. ప్రస్తుతం మూడు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లో ఇళ్ల వద్ద, బహిరంగ ప్రదేశాలు, పొలాల్లోని ఖాళీ స్థలాల్లో టెంట్లు వేసి, డీజే సౌండ్లతో ఆటా, పాటలతో ఉల్లాసంగా అర్ధరాత్రి వరకు గడిపారు. ఆ తర్వాత కేక్‌లను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



ధారూరులోని ఓ బేకరీలో కేక్‌లను కొనుగోలు చేస్తున్న మహిళలు

కులమతాలకు అతీతంగా..



స్వాములకు అన్నదానం చేస్తున్న సులేమాన్

బషీరాబాద్(తాండూరు): హిందు, ముస్లింల స్నేహ భావానికి ప్రతీకగా అయ్యప్ప మాలధారులకు పెద్దేముల్ మండలానికి చెందిన సులేమాన్ ఆదివారం భిక్ష పెట్టించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మీసేవ కేంద్రాన్ని సులేమాన్ నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో 30 మంది మాలధారణ చేశారు. ఆ స్వాములకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా సులేమాన్ మాట్లాడుతూ హిందువులు, ముస్లిం పండగ రోజుల్లో ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని, అదేబాటలో తాను హిందువులకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్వాములకు అన్నదానం చేశానని అన్నారు. సులేమాన్‌కు స్వాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రవణ్, చందర్, రాఘవేందర్, సునిల్ ప్రసాద్, చందు, మహారాష్ట్ర అంబన్న, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను ప్రతిఒక్కరూ పఠించాలి



భగవద్గీత కంఠస్థ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

అనంతగిరి(వికారాబాద్): భగవద్గీతను ప్రతిఒక్కరూ పఠించాలని సాహితి సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరకాంతం, కృష్ణగౌడ్ అన్నారు. వికారాబాద్‌లోని సిద్దార్థ స్కూల్‌లో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ఎల్‌కేజీ టూ 10 వతరగతి విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కంఠస్థ పోటీల్లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. పాఠశాల స్థాయిలో సుమారు 650మంది విద్యార్థులు వివిధ స్థాయిల్లో పాల్గొనగా వారిలో నుంచి వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన 82 మంది విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొన్నారన్నారు.

ఎల్‌కేజీ, యూకేజీ, ఫస్ట్ క్లాస్ విభాగాల్లో సాయివీక్షిత, సంజన, శ్రీ వశిష్ట గెలుపొందగా, 2, 3, 4 వతరగతి విభాగాల్లో హర్షిక, అక్షర గౌరి గెలుపొందారు. 5,6,7వ తరగతి విభాగాల్లో పావని, శ్రీవంశిక, అనిత, వ్యాస్, అన్సికలు గెలుపొందారు. 8,9,10 తరగతి విభాగాల్లో వర్ష, శ్రీవర్ష, సాయివంశీలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో చిన్మయ మిషన్ అధ్యక్షుడు కే.రమేష్‌కుమార్, కజ్జం రమేష్, నాగభూషణం, భద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓ బదిలీ

బషీరాబాద్(తాండూరు): బషీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న ఉమాదేవి బదిలీ అయ్యారు. మండల కార్యాలయంలో సుపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉమాదేవికి ఇటీవల ఎంపీడిఓగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. మండలంలో విధులు నిర్వహించేందుకు ఇష్టంలేని ఉమాదేవి కొన్ని రోజులుగా సెలవులో ఉన్నారు. దీంతో జిల్లా పరిషత్ అధికారులు నవాబ్‌పేట్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.

ఆర్టీఏ కొరడా

- కార్మిక శాఖలో నమోదు కాని వాహనాలపై
- తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన రవాణాశాఖ
- కార్మికశాఖ గుర్తింపు లేకుంటే అన్ని పౌరసేవలకూ బ్రేక్

సాక్షి, సిటీబ్యూరో:

కార్మికశాఖ గుర్తింపు లేని రవాణా వాహనాలపై కొరడా ఝుళిపించేందుకు ఆర్టీఏ సన్నద్ధమైంది. హైకోర్టు ఆదేశాల మేరకు మోటార్ వర్కర్స్ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ బస్సులు, స్కూల్ బస్సులు, వ్యాన్‌లు, లారీలు, డీసీఎంలు, క్యాబ్‌లు తదితర ప్రయాణికుల రవాణా, సరుకు రవాణా వాహనాలకు కార్మికశాఖ అనుమతి తప్పనిసరి. అలా అనుమతి పొందిన వాహనాలకు మాత్రమే రవాణాశాఖ పర్మిట్లను జారీ చేయాల్సి ఉంటుంది. ఏడాదికి ఒకసారి ఇచ్చే ఈ పర్మిట్లకు ఇక నుంచి బ్రేక్ పడనుంది. కార్మికశాఖ గుర్తింపు లేకుండా తిరిగే వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయనున్నట్లు హైదరాబాద్ సంయుక్త రవాణా కమిషనర్ పాండురంగనాయక్ తెలిపారు. ఇప్పటి వరకు వివిధ రకాలుగా వాహన యజమానులకు అవగాహన కల్పించిన రవాణా అధికారులు తాజాగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు. జనవరి నుంచి ఇలాంటి వాహనాలకు పర్మిట్లను నిలిపివేయడమే కాకుండా ఫిట్‌నెస్ పరీక్షలు, పన్ను చెల్లింపులు తదితర అన్ని రకాల పౌరసేవలకు సైతం బ్రేక్ పడనుంది. కార్మిక సంక్షేమ చట్టాలను తుంగలో తొక్కి కొందరు వాహన యజమానులు ఒకే డ్రైవర్‌తో 15 గంటల పాటు ఏకధాటిగా పని వాహనాలు నడిపించడం, దూరప్రాంతాల వాహనాలకు ఇద్దరు డ్రైవర్‌లు ఉండాలనే నిబంధన పాటించకపోవడం, 8 గంటల పనివిధానం లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కార్మిక, రవాణా శాఖలు అప్రమత్తమయ్యాయి.

ఈ నిబంధనలు తప్పనిసరి...

- మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యాక్ట్ (1961), సెక్షన్ 3 ప్రకారం రవాణా వాహనాలు కలిగి ఉన్న వాహన యజమాని కార్మికశాఖ వెబ్‌సైట్ www. labour. telangana. gov. in ద్వారా నేరుగా నమోదు చేసుకోవాలి. ఇందుకోసం ప్రతి వాహనానికి రూ.500 చొప్పున కార్మికశాఖలో ఫీజు చెల్లించాలి.
- అలా నమోదు చేసుకొన్నట్లు కార్మికశాఖ నుంచి టోకెన్ తీసుకొని వచ్చిన వాహనాలకు మాత్రమే ఆర్టీఏలో పర్మిట్లను ఇస్తారు. ప్రతి ఏటా ఇచ్చే ఈ పర్మిట్లకు ఇక నుంచి ఈ నిబంధన తప్పనిసరి.
- వాహనాలు తిరిగే రూట్లు. ఏ వాహనానికి ఎంత మంది డ్రైవర్‌లను వినియోగిస్తున్నదీ స్పష్టంగా పేర్కొనాలి.
- జాతీయ పర్మిట్లు ఉన్న సరుకు రవాణా వాహనాలకు కచ్చితంగా ఇద్దరు డ్రైవర్‌లు ఉండాలి.
- 8 గంటల పనివిధానం అమలు చేయాలి.
- జనవరి నుంచి ఈ నిబంధనలు పాటించకుండా రోడ్డెక్కే వాహనాల పర్మిట్లను నిలిపివేయడమే కాకుండా చట్టపరంగా కేసులు నమోదు చేసి న్యాయ విచారణకు పంపించే అవకాశం ఉంది.

కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయి



మాట్లాడుతున్న మాజీ మంత్రి రవీంద్రనాయక్

సైదాబాద్: లంబాడీలు, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి రవీంద్రనాయక్ అన్నారు. ఆదివారం సింగరేణి కాలనీలోని సీపీఐ కార్యాలయంలో శంకర్‌నాయక్ అధ్యక్షతన లంబాడీలు, ఆదివాసీల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని దిక్కరించి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కుట్ర పన్నుతున్నారని, వారి ఆటలను సాగనివ్వబోమని హెచ్చరించారు. ఆదివాసీలు, లంబాడీలను షెడ్యూల్డ్ తెగలుగా రాజ్యాంగం గుర్తించిందన్నారు. . సమైక్య పాలనలో లంబాడీలకు 6 శాతం రిజర్వేషన్లు రావల్సి ఉండగా 3 శాతం మాత్రమే అమలయ్యాయన్నారు. తెలంగాణలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు, తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఇప్పటి వరకు అములకు నోచుకోలేదన్నారు. రిజర్వేషన్ల అంశంపై మాట్లాడకుండా లంబాడీలు, ఆదివాసీల మధ్య ప్రభుత్వం చిచ్చు పెడుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు బర్లు, గోర్లు, చేపలు అవసరం లేదని, నిధులు, నీళ్లు, నియామకాలు కావాలన్నారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ...ఒక తల్లి బిడ్డల్ని వేరు చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని, విడిపోవాలనే అభిప్రాయం తమకు లేదన్నారు. కార్యక్రమంలో సూర్యనాయక్, గణేష్‌నాయక్, రాజునాయక్, రూప్‌సింగ్, దశరథ్, పాండు, అశోక్‌రాథోడ్, మంగ్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జోక్యంతోనే సైన్స్ కాంగ్రెస్ తరలింపు



మాట్లాడుతున్న డాక్టర్ కాశీం

హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతోనే ఓయూలో జరగాల్సిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ తరలి పోయిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కళాశాల న్యూసెమినార్ హాల్‌లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీవీవీ, డీఎస్‌యూ, టీవీఎస్, ఎంఎస్‌వో, టీఎస్‌యూ, దంసా, ఎంఎస్ఎఫ్, సీఎంఎస్ ఓయూఆర్ఎస్ సంఘాల ఆధ్వర్యంలో సైన్స్ కాంగ్రెస్ తరలింపు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. లింగ్విస్టిక్స్ అధ్యాపకులు అన్సారీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ప్రొ.పీఎల్ విశ్వేశ్వర్‌రావు, ప్రొ.పద్మజషా, డాక్టర్ కాశీం తదితరులు మాట్లాడుతూ ఓయూలో నిర్వహించతలపెట్టిన సైన్స్ కాంగ్రెస్ తరలి వెళ్లడం వెనుక రాష్ట్ర ప్రభుత్వ హస్తముందన్నారు. ప్రభుత్వం వర్సిటీలలో మితిమీరిన జోక్యం చేసుకుంటూ స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తోందని ఆరోపించారు.


నేరుగా సీఎంసీకి ఫిర్యాదు చేయండి

- ఏసీపీ ఆధ్వర్యంలో సెంట్రల్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు

సాక్షి, హైదరాబాద్:

పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ చేయడం లేదా... ఒకవేళ కేసు నమోదుచేసిన విచారణ చేయకుండా కాలయాపన చేస్తున్నారా... ఇటువంటి వెతల నుంచి బాధితులకు విముక్తి కల్పించేందుకు నగర పోలీసు కమిషనరేట్‌లో సెంట్రల్ మానిటరింగ్‌సెల్ (సీఎంసీ)ను ఏర్పాటుచేశారు. ఏసీపీ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ప్రాంగణంలో సీఎంసీ కార్యకలాపాలు నిర్వహిస్తుందని నగర పోలీసు కమిషనర్ శ్రీనివాస రావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత ఠాణాలో న్యాయం జరగకుండా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ఈ సెల్ పనిచేస్తుందన్నారు. ‘ తొలుత తమ పరిధిలోని ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేసి రసీదు పొందాలి.

ఆ ఫిర్యాదుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోయినా... నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోయినా.. కేసు నమోదుచేసి ఎటువంటి విచారణ చేయకపోయినా సీఎంసీని సంప్రదించవచ్చు. అన్ని పని దినాల్లో సాయంత్రం ఐదు గంటల వరకు పని చేస్తుంది. 9490157512, 040 23260720, 040 27852041 నంబర్లలో సంప్రదించవచ్చ’ని తెలిపారు. ఫిర్యాదుతో పోలీసు స్టేషన్‌కు వెళ్లినా కేసు నమోదుచేయడం లేదనే ఆరోపణలు వస్తుండడంతో ఈ సెల్‌ను ఏర్పాటుచేశారు. ఎవరైనా, ఏదైనా పోలీస్‌స్టేషన్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటే వారు ఈ ఫోన్ నంబర్లలో సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు.



పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

పట్టాలెక్కని పల్లె ప్రగతి

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం

150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు

రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..

రూ.450 కోట్లు ప్రపంచ బ్యాంకు సమకూరుస్తున్న నిధులు

రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

నిధులున్నా ఖర్చుచేయని వైనం.. మూడేళ్లుగా ప్రచారానికే పరిమితం

జనగామ నుంచి ఇల్లందుల వెంకటేశ్వర్లు:

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ –టీఆర్‌ఐజీపీ) పట్టాలెక్కడం లేదు. పథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్న పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం..

పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.

కేటాయింపులు ఉన్నా..


రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికవృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే..

హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. ఉన్నట్టుండి ఈ కార్యక్రమాల అమలును నిలుపుదల చేశారు.

లక్ష్యం పెద్దదే.. అయినా..


రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుక బడిన ప్రాంతాల్లోని ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు.



ఆయా జిల్లాలు (ఎంపికైన మండలాలు): వరుసగా.. ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, నిజామాబాద్

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు.

ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఏ కారణాల వల్ల నిలిపివేశారో తెలియడం లేదు. ఈ పథకంపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.



లైన్ క్లియర్

ఢిల్లీ టూ చెన్నై.. చురుగ్గా సాగుతున్న రైల్వే మూడో లైన్ పనులు

పెద్దపల్లి నుంచి ఆది వెంకట రమణారావు:

ఉత్తర, దక్షిణ భారత దేశాన్ని అనుసంధానం చేసే కీలకమైన రైల్వే మూడో ట్రాక్ కొత్త సంవత్సరంలో మొదలు కానుంది. ఢిల్లీ టూ చెన్నై గ్రాండ్ ట్రంక్‌లైన్‌లో రద్దీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేస్తున్న మూడో లైన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గూడ్స్ రైళ్లతో ఆదాయం మరింత పెంచుకోవడం, ప్యాసింజర్ రైళ్లు మరిన్ని నడిపించడం, సమయం ఆదా చేయడానికి ఈ మూడో లైన్ దోహదం చేయనుంది. ఇందుకోసం ఉత్తర తెలంగాణలోని వరంగల్ అర్బన్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో సాగుతున్న పనులు చివరి దశకు చేరుకొన్నాయి.


రామగుండంలో చురుగ్గా సాగుతున్న మూడో లైన్ పనులు

కాజీపేట టూ బల్లార్షా

ఎన్నో ఏళ్లుగా ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా కేంద్రం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు 202 కిలోమీటర్ల మేర రైల్వే మూడో లైన్‌ను నిర్మించేందుకు అనుమతినిచ్చింది. రూ.2063.03 కోట్ల అంచనా వ్యయంతో 2010 జనవరిలో పనులు మొదలయ్యాయి. పలు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగింది. ప్రస్తుతం ఎగువ, దిగువతో కూడిన రెండు లైన్లు మాత్రమే ఉండడంతో రద్దీ అధికమై, రైల్వేశాఖకు నష్టం వాటిల్లుతోంది. దీనితో దక్షిణమధ్య రైల్వేశాఖ కాజీపేట నుంచి మహారాష్ట్రలోని బల్లార్షా వరకు కొత్తగా మూడో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు చేపట్టింది. ఈ పనులు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.2,403.22 కోట్లు ఖర్చు కావచ్చన్నది రైల్వే శాఖ అంచనా.

ఈ రూట్లో రద్దీ అధికం..

ఉత్తర, దక్షిణ భారత దేశాలను కలిపే కాజీపేట టూ బల్లార్షా రైల్వే లైను అత్యంత రద్దీగా ఉంటుంది. చెన్నై టూ ఢిల్లీ వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. ఈ మార్గంలోని ఘట్ చందూర్, మానిక్‌ఘడ్, కాగజ్‌నగర్, రేచిన్‌రోడ్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, రాఘవాపూర్, పెద్దపల్లి, జమ్మికుంట లో గూడ్స్ రైళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. సిమెంట్, బొగ్గు, ఎఫ్‌సీఐ సరుకులను రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా ఒక్కో స్టేషన్‌లో ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల నుంచి రూ.1500 కోట్ల ఆదాయం రైల్వేకు వస్తోంది.

ఒక అంచనా ప్రకారం ప్రస్తుతం ట్రాక్‌పై 100 రైళ్లు నడవాల్సి ఉంటే, 180 రైళ్లు నడుస్తున్నాయి.

“ కాజీపేట–మందమర్రి–బల్లార్షా లైనులో సింగరేణి బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి. మూడో రైల్వే ట్రాక్ పూర్తయితే బొగ్గు రవాణా ఊపందుకోవడంతో పాటు, రైల్వే ఆదాయం గణనీయంగా పెరగనుంది.

“ మూడో రైల్వే లైను పనులను విభజించి చేపడుతున్నారు. దీన్నే చెన్నై – న్యూఢిల్లీ నుంచి గ్రాండ్ ట్రంక్ రూట్‌గా పేర్కొంటారు. ఈ లైన్ కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, కరీంనగర్ జిల్లాల పరిధిలో 29.35 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.160 కోట్లు కేటాయించడంతో పనులు త్వరగా సాగుతున్నాయి. పనులు తుది దశకు రావడంతో జనవరి నెలలో రైల్వే మూడో ట్రాక్ నుంచి రైళ్లు నడిపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సేఫ్టీ అధికారుల బృందం పర్యటించి ట్రాక్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీరిచ్చే నివేదిక ఆధారంగా ప్రారంభోత్సవానికి తేదీ ఖరారు చేస్తామని రైల్వే అధికారి ఒకరు తెలిపారు.



కోటి కాంక్షలతో కొత్త ఏడాది..

- కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఉన్నత స్థాయికి ఎదుగుతామని, విద్యలో రాణిస్తామని విద్యార్థుల ధీమా
- జిల్లా, నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ
- నూతన సంవత్సరం సందర్భంగా మనోగతం

కాలగమనంలో మరో ఏడాదికి మరికొన్ని గంటల్లోనే వీడ్కోలు పలకబోతున్నాం. తీపి.. చేదు.. మంచి.. చెడులతో 2017కి బై బై చెప్పేశాం. కొత్త సంవత్సరంలో ప్రభుత్వపరంగా అధికారులు, ప్రజాప్రతినిధులు తమకు ఏమి మేలు చేస్తారు. ఏయే కార్యక్రమాలను నిర్వహించబోతున్నారనే విషయాలపై స్వతహాగా ప్రజలకు ఉత్కంఠ ఉంటుంది. వచ్చే సంవత్సరంలో చేసే మేలేంటో, ప్రయోజనాలేమిటో తెలుసుకోవాలనే ఉత్సుకత కూడా వారికి ఉంటుంది. దీంతో కొత్త సంవత్సరంలో 'కొత్త నిర్ణయాలు, ప్రవేశపెట్టబోయే పాలన సంస్కరణలు, అనుసరించబోయే కొత్త విధానాలు, తదితర విధానపరమైన నిర్ణయాలపై జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ.

సాక్షి, వికారాబాద్/ కరన్‌కోట్:

ఈ-పాస్ పుస్తకాలు అందిస్తాం



రెవెన్యూపరంగా 2018 కొత్త సంవత్సరంలో ప్రజలకు చాలా ప్రయోజనమైన విషయాలు ప్రభుత్వం తరఫున కల్పించే అవకాశాలు ఉన్నాయి. మొదటగా భూ ప్రక్షాళన ఇప్పటికే పూర్తయ్యింది. దీంతో కొత్త సంవత్సరంలో ఇప్పటివరకు ఉన్న మాన్యువల్ పట్టాదారు పాసు పుస్తకాలు కాకుండా ఈ-పాసు పుస్తకాలను అందిస్తాం. సరైన, స్వచ్ఛమైన రికార్డులతో కూడిన ఈ-పాసు పుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. జిల్లాలో భూప్రక్షాళన కూడా పూర్తయింది. అదే విధంగా రైతుకు పెట్టుబడి రాయితీ కింద ఎకరానికి రూ.4 వేలు ఖరీఫ్‌కు, రూ.4 వేలు రబీకి అందించడానికి కూడా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ సహాయం కూడా ఇవ్వనున్నాం. భూ ప్రక్షాళనతో రెవెన్యూ సమస్యలు చాలావరకు పరిష్కరించగలిగాం. ఇక కొత్త సంవత్సరం నుంచి భూ సమస్యల కోసం తిరిగే పని తప్పుతుంది.

– సంధ్యారాణి, ఇన్‌చార్జి జేసీ, డీఆర్‌ఓ

విద్యుత్ స్టార్టర్లను తొలగించుకోవాలి



కొత్తేడాది జనవరి నుంచి రబీ సీజన్‌కు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని నిర్ణయించింది. రైతుల ఉపయోగార్థం ఆటోమేటిక్ స్టార్టర్లను వెంటనే తొలగించుకోవాలి. లేదంటే భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది. రైతు పెట్టుబడి కింద వచ్చే ఖరీఫ్ నుంచి రూ.4 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. దీంతో అర్హులైన వారందరికీ వచ్చేలా చర్యలు తీసుకుంటాం. జిల్లాలో ఇప్పటికే 28 భూసార పరీక్ష కేంద్రాలు ప్రారంభించాం. మరో 24 వచ్చే సంవత్సరంలో అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తున్నాం. ఏఈఓల కొరతతో వీటిని ప్రారంభించడానికి వీలు కాలేదు. వచ్చే ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూస్తాం. ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న సబ్సిడీలు, ఫసల్ బీమా పథకాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి చర్యలు చేపడతాం. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది.

– గోపాల్, జిల్లా వ్యవసాయాధికారి

అడిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి



గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. జిల్లాలో ఈ సంవత్సరం 65 లక్షల 19 వేల పనిదినాలను కల్పించాం. జిల్లాలో మొత్తం 1,84,494 జాబ్ కార్డులు ఉన్నాయి. మొత్తం కూలీలు ఈ పథకంలో 4,26,915 మంది నమోదు కాగా, రెగ్యులర్‌గా పనికి వస్తున్న కూలీల సంఖ్య సుమారుగా 3 లక్షల వరకు ఉంది. జిల్లాలో 1,10,100 జాబ్‌కార్డులకు వంద రోజుల పని కల్పించాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా రాష్ట్రంలోనే ఉపాధి హామీ పథకాన్ని అగ్రస్థానంలో నిలపడానికి కృషిచేస్తాం. జిల్లా మరింత సమగ్రాభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నా.

– జాన్సన్, పీడీ, డీఆర్‌డీఓ

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం..



కొత్త సంవత్సరం ప్రథమార్థంలోనే పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. మార్చిలో వార్షిక పరీక్షలు 14,893 మంది విద్యార్థులు రాయనున్నారు. వీరితో పాటు 581 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు. పది మంది విద్యార్థులను ఒక టీచర్ దత్తత తీసుకోవాలని ఇప్పటికే సూచించాం. ప్రత్యేక తరగతులను కూడా ప్రారంభించాం. గతేడాది కంటే మెరుగైన ఫలితాలను సాధించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. మొత్తానికి ఈ విద్యా సంవత్సరంతో పాటుగా వచ్చే (2018) విద్యా సంవత్సరం కూడా విద్యాభివృద్ధికి కృషిచేస్తాం.

– జి.రేణుకాదేవి, జిల్లా విద్యాధికారి

తుంపర, బిందు సేద్యాలకు ప్రాధాన్యం



జిల్లాలో సాగునీటి వనరులు తక్కువ ఉండడంతో బిందు, తుంపర సేద్యాలకు ప్రోత్సాహకాలు, ప్రాధాన్యమిస్తున్నాం. కొత్త సంవత్సరంలో కూడా కొనసాగిస్తాం. ఈ సంవత్సరం ఈ సాగుకు 4,146 హెక్టార్లలో జిల్లావ్యాప్తంగా 4,071 మంది రైతులకు అందజేశాం. ఎస్సీ రైతులకు వర్మీ బెడ్లు, టార్పాలిన్ కవర్లను సబ్సిడీపై అందించాం. కొత్త సంవత్సరంలో జిల్లాలో క్రాప్ కాలనీలు ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. వికారాబాద్ 4, నవాబుపేట 4, తాండూరు 3, పరిగి 2, కొడంగల్‌లో 2 కాలనీలు ఏర్పాటుచేయాలని ప్రాథమికంగా నిర్ణయించాం. ఈ కాలనీలలో చేరిన రైతులకు ప్రభుత్వం నుంచి సహకారం, ప్రోత్సాహం అందుతుంది.

– సంజయ్‌కుమార్, ఉద్యానశాఖ జిల్లా అధికారి

అభివృద్ధికి పెద్దపీట



గతేడాది లోటుపాట్లను సవరించుకుంటూ నూతన సంవత్సరంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తాం. గ్రామీణ ప్రాంతాలతో కూడిన మన జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తాం. గ్రామాలకు రోడ్లు, రవాణాతో పాటుగా అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యాలయాలకు సదుపాయాల కల్పన తదితర అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటాం. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి నుంచి అమలులోకి రానున్న సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటుగా మిషన్ కాకతీయ, భగీరథలాంటి పథకాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. కల్యాణలక్ష్మి, పింఛన్లు, షాదీ ముబారక్, కులవృత్తులను ప్రోత్సహించే కార్యక్రమాలను వేగవంతం చేస్తాం. వచ్చే ఏడాది ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నా.

– పి.మహేందర్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

అందరి సహకారంతో అభివృద్ధి



అందరి సహకారంతో వికారాబాద్ నియోజవర్గాన్ని కొత్త సంవత్సరంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పాటుపడతా. 2017 ప్రథమార్థంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వికారాబాద్ పర్యటనకు వచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాంతంపైన ఆయనకు అన్ని విధాలుగా అవగాహన ఉంది. దీంతో సంపూర్ణ అభివృద్ధికి నిధులు కేటాయించవచ్చునని ఆశిస్తున్నా. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. మంత్రి మహేందర్‌రెడ్డి సహకారంతో ప్రజల సంక్షేమానికి, వికారాబాద్ అభివృద్ధికి పెద్దపీట వేస్తా. వచ్చే ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవాలి. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నా.

– సంజీవరావు, ఎమ్మెల్యే, వికారాబాద్

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా. పూర్తిగా గ్రామీణ ప్రాంతాలతో ఏర్పడిన వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి సాధ్యమైనన్ని నిధులను తీసుకురావడానికి కృషిచేస్తా. ఇన్నాళ్లు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కొడంగల్‌కు ఇటీవల కోట్లాది రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది. అగ్నిమాపక కేంద్రం మంజూరైంది. అన్ని రంగాల్లో జిల్లాను ముందుకుతీసుకెళతాం.

– పి.నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ

ప్రాజెక్టుల సాధనకు పోరాడుతా



వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు సస్యశ్యామలం కావాలంటే పాలమూరు-రంగారెడ్డి, చేవెళ్ల-ప్రాణహిత సాగునీరు రావాల్సిందే. ఈ ప్రాజెక్టును వికారాబాద్ నుంచి పరిగి వరకు విస్తరించడానికి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషిచేశారు. కానీ ఇప్పుడు వాటిని మార్చేసి జిల్లా నోటిలో మట్టికొట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇచ్చే వరకు వచ్చే సంవత్సరంలోనూ శక్తివంచన లేకుండా పోరాడుతా. రైల్వే లైను సాధనకు కృషిచేస్తా. హైదరాబాద్-బీజాపూర్ నాలుగు లైన్ల రోడ్డు త్వరితగతిన పూర్తయ్యేలా, పరిగిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనకు పాటుపడతా. ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెస్తా. కోయిల్‌సాగర్ తాగునీటి సరఫరా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటా.

– రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే, పరిగి

కొడంగల్‌కు 100 పడకల ఆస్పత్రి



కొడంగల్ 100 పడకల ఆస్పత్రి సాధించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా. కొడంగల్‌తోపాటు కోస్గి ఆస్పత్రుల స్థాయిని పెంచడానికి కృషి చేస్తా. ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలలకు భవనాలు మంజూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కొత్త భవన నిర్మాణం పూర్తి చేయడానికి ప్రయత్నిస్తా. కొడంగల్‌లో మినీ స్టేడియం మంజూరుకు ప్రభుత్వంపై పోరాటం చేస్తా. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండడంతో నిధులు ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. అయినప్పటికీ తాను నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి కోసం ఎంతదాకానైనా పోరాడుతూనే ఉంటా.

– ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే, కొడంగల్

కష్టపడి మంచి మార్కులు సాధిస్తా



అనంతగిరి: పదో తరగతి చదువుతున్నా. కష్టపడి చదివి పదికి పది శాతం మార్కులు సాధించడానికి ప్రయత్నిస్తున్నా. కొత్త సంవత్సరంలో పాఠశాలకు రెగ్యులర్‌గా వెళ్లి ప్రత్యేక తరగతులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అనుకుంటున్నా. మంచి మార్కులు సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. ఇప్పటివరకు కొంత సమయాన్ని వృథా చేశాం. ఇక మీదట చేయకుండా కష్టపడి చదువుతా.

– భవానిప్రసన్న, పదో తరగతి, జెడ్పీహెచ్‌ఎస్ (బాలికల) పాఠశాల

ఉద్యోగం సాధిస్తా..



గతేడాది వెలువడిన టీఆర్‌టీలో సీఎం సెకండియర్ వాళ్లకు అవకాశం ఇస్తే బాగుండేదని ఆశిస్తున్నాం. మాకు అవకాశం ఇవ్వకపోవడంతో నిరుత్సాహపడ్డా. సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుతాను. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను ఎప్పటికప్పుడు చదువుతూ సబ్జెక్టుపై పూర్తిగా పట్టు సాధిస్తాను. తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు కృషి చేస్తున్నా.

– కృష్ణవేణి, విద్యార్థి, వికారాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాల, వికారాబాద్

ప్రభుత్వ ఉద్యోగమే ధ్యేయం



ప్రభుత్వ ఉద్యోగ సాధన కోసం కష్టపడి చదువుతా. కొత్త ఏడాదిలో సమయాన్ని వృథా చేసుకోకుండా నిత్యం పుస్తకాలతో గడుపుదామని నిర్ణయించుకున్నా. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉద్యోగం ఉంటేనే జీవితంలో మంచిపేరుతో పాటు మంచి జీవితం ఉంటుందని నా అభిప్రాయం. ఉద్యోగ సాధన కోసం కృషి చేస్తున్నా.

– వేణుగోపాల్ దేశ్‌పాండే, ఇంటర్ విద్యార్థి, తాండూరు

సినిమాలు మానేస్తా..



నేను సినిమాలు బాగా చూస్తాను దీంతో చదువులో వెనకబడ్డాను. ఈ యేడాది నుంచి సినిమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా. చదువుపై పూర్తిస్థాయిలో చదువుపై దృష్టిపెడుతా. మంచి మార్కులతో ఉత్తీర్ణత పొంది డిగ్రీ మంచి కళాశాలలో సీటు సంపాదించేందుకు ఇప్పటి నుంచి చదువుతాను. ప్రభుత్వం మాకు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాను.

– హరీష్, హెచ్‌ఈసీ సెకండ్ ఈయర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఫుల్ జోష్..

కాలగర్భంలోకి మరో ఏడాది వెళ్లిపోయింది. కొత్త సంవత్సరాన్ని (2018) ప్రజలు ఆహ్వానించారు. నూతన ఉత్సాహంతో సంబరాలు చేసుకున్నారు. కేక్‌లు కట్ చేసి.. పాటలు వేస్కొని గంతులు వేశారు. జిల్లా అంతటా ఆదివారం సాయంత్రం 8 నుంచి సోమవారం 3 గంటల దాకా ఉత్సవాల్లో మునిగితేలారు.

– అనంతగిరి (వికారాబాద్)



కేక్ కట్ చేస్తున్న యువకులు



సంబరాల్లో మునిగిన యువత



కేక్ కట్ చేసి చిల్ అంటున్న చిన్నా.. పెద్ద

అమ్మ కోరిక నెరవేర్చుతా



మంచి ఉద్యోగం సాధించి జీవితంలో సొంతంగా స్థిరపడాలనేది మా అమ్మ కోరిక. ఈ ఏడాది డిగ్రీ పూర్తి కాగానే ఏదైనా ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉన్నత చదువులు పూర్తి చేస్తాను. మా గ్రామంలోని యువజన సంఘాల సభ్యులతో కలిసి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అనుకుంటున్నా. నేటితరం యువతకు ఆదర్శంగా నిలవవాలని నిశ్చయించుకున్నా.

– ఆనంద్‌గౌడ్, సింధూ డిగ్రీ కాలేజ్ విద్యార్థి

అందరి ఆశలు నెరవేరుస్తా..



ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచిగా చదవాలని నిశ్చయించుకున్నా. 2017 లో మా కాలేజ్ లెక్చరర్స్ నా పైన పెట్టుకున్న ఆశలను నెరవేర్చలేకపోయా. కానీ ఈసారి అలాకాకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రెండు, మూడు గంటలు ఎక్కువ కేటాయించి వారి ఆశలు వమ్ము కాకుండా చూస్తాను. మంచి మార్కు సాధించి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తా.

– మనీషా, భాష్యం కళాశాల, తాండూరు

టాప్ ర్యాంకు సాధనే లక్ష్యం



కరన్‌కోట్: గతంలో అనుకున్న విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో కాలేజ్‌లో టాప్ ర్యాంకు సాధించా. ఈ నూతన సంవత్సరంలో తాండూరులో టాప్ ర్యాంకర్‌గా నిలవాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నా. ఇది సాధించేలా ప్రయత్నం చేస్తున్నా. కళాశాలకు మంచి పేరు వచ్చే విధంగా కృషిచేస్తా.

– వర్షారెడ్డి, ఇంటర్ విద్యార్థిని, తాండూరు


కొత్త వ్యాపారం ప్రారంభిస్తా



2017లో అనుకున్న విధంగా ఇంటర్‌లో మంచి మార్కులే సాధించాను. మాది మొదటి నుంచి వ్యాపార కుటుంబం. కొత్త ఏడాదిలో కొత్తగా వ్యాపారం ప్రారంభించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నా. దీంతోపాటు పాఠశాల విద్యార్థులకు అవసరమైన వస్తువులు సమకూర్చుతూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. 2018లో కూడా వచ్చే లాభాల్లో కొంతమొత్తం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తా.

– జీ.సుశాంక్, విద్యార్థి, తాండూరు

విదేశాల్లో ఉన్నత చదువు



ఈ ఏడాది ఇంటర్ పూర్తికాగానే విదేశాలకు వెళ్లి చదువుకోవడమే లక్ష్యం. ఉన్నత చదువులు పూర్తి చేసి తల్లిదండ్రులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తా. కెరీర్‌లో ఉన్నతంగా రాణించి అమ్మాయిలు అబ్బాయిలకు తక్కువ కాదంటూ నిరూపిస్తా. ఇంట్లో నాకు ఇచ్చే ప్యాకెట్ మనీతో కొంత స్నేహితులతో కలిసి స్వచ్ఛంద సంస్థకు ఇస్తున్నాను.

– హారిక, ఇంటర్ విద్యార్థిని, తాండూరు

ఆత్మవిశ్వాసం పెరిగింది



కుటుంబ ఆర్థిక పరిస్థితితో కొంతకాలంగా పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదువుతున్నా. నా సొంత కాళ్లపై నిలబడగలననే ఆత్మవిశ్వాసం పెరిగింది. ఏదైనా సాధించాలనే తపన ఉన్నప్పుడు దానికి ఏది అడ్డంకిగా ఉండకూడదని చదువుకుంటూనే ఉద్యోగం చేస్తున్నా. ఈ కొత్త ఏడాదిలో బషీరాబాద్ వివేకానంద యువజన సంఘం తరఫున పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నా ప్లాన్.

– గొల్ల హన్మంతు, డిగ్రీ విద్యార్థి, బషీరాబాద్


ఎస్సై ఉద్యోగం కోసం



పార్ట్ టైమ్ జాబ్ చేస్తూ ఎస్సై ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతున్నా. కొత్త ఏడాదిలో జీవితాన్ని బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాను. మా ఇల్లు అనాథాశ్రమం విద్యార్థులతో కలిసి అనాథల హక్కుల కోసం పోరాటం చేస్తున్నా. స్నేహితుల సహాయంతో నావంతుగా వారికి సహాయసహకారాలు అందిస్తా.

– విజయ్‌భాస్కర్‌రెడ్డి, విద్యార్థి, ఇందర్‌చెడ్

మంచిమార్కులు సాధిస్తా



పలు కారణాలతో గత ఏడాది అనుకున్న లక్ష్యం పూర్తి చేయలేకపోయా. ఇంటర్ మొదటి సంవత్సరంలో మార్కులు తక్కువ వచ్చాయి. ఈ ఏడాది గతం కంటే మెరుగ్గా చదివి మంచి మార్కులు సాధించేలా ప్రయత్నం చేస్తా. కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చేలా కృషి చేస్తా.

– వాహెద్, భాష్యం కళాశాల, తాండూరు

ఎంసెట్ ర్యాంకు సాధిస్తా



కొత్త ఏడాదిలో ఎంసెట్ ర్యాంకు సాధిస్తా. నేను అనుకున్న విధంగా కెరీర్‌లో కుదురుకోవడానికి శ్రద్ధతో ముందుకు కదులుతా. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు త్వరగా వివాహాలు చేస్తున్నారు. ఇది దారుణం. చైల్డ్‌లైన్ సహకారంతో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తాను.

– ప్రీతిలయ, విద్యార్థిని, తాండూరు

బీజేపీ జెండా ఎగురవేస్తాం

పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పటేల్ రవిశంకర్



కోనాపూర్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: వచ్చే అసెంబ్లీ 2019 ఎన్నికల్లో నియోజక వర్గంలో బీజేపీ జెండా ఎరుగవేస్తామని ఆ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ ధీమా వ్యక్తంచేశారు. మండలంలోని చెన్‌గేస్‌పూర్, కోనాపూర్ గ్రామాల్లో ఆ పార్టీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ హవా కొనసాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందన్నారు. మండలంలోని మిట్టబాసుపల్లికి చెందిన వాడినని, మండలవాసులు ఆదరించాలని కోరారు. ప్రతీ గ్రామంలో పర్యటించి బూత్ కమిటీలు వేస్తామన్నారు. అనంతరం కోనాపూర్, చెన్‌గేస్‌పూర్ గ్రామాల్లోని యువకులు బీజేపీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ కార్యక్రమంలో జయశ్రీ పటేల్, నియోజకవర్గ కన్వీనర్ పాండు పూజారి, జిల్లా కార్యదర్శి పటేల్ విజయ్‌కుమార్, నాయకులు బొప్పి సురేష్, యువకులు రాధకృష్ణగౌడ్, వంశీకృష్ణగౌడ్, కృష్ణ, ప్రవీణ్‌గౌడ్, సాయిగౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

రెడ్డీల హక్కులు సాధించడమే జాగృతి లక్ష్యం

జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



రెడ్డి జాగృతి నాయకులు

నవాబుపేట(వికారాబాద్): రెడ్డీల హక్కులు సాధించడమే లక్ష్యంగా రెడ్డి జాగృతి సంఘం పని చేస్తోందని రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి గార్డెన్‌లో రెడ్డి జాగృతి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28న నిర్వహించనున్న రెడ్డి జన జాగృతి మహాసభకు సన్నాహక సమావేశంగా, రెడ్లందరిని జాగృతి పరచడానికి మండల కోర్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేసి పటిష్టం చేస్తారన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రైతు సంక్షేమం కోసం జాగృతి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, భీంరెడ్డి, మాణిక్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా విశ్వాసం కోల్పోయిన టీఆర్‌ఎస్

టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మల్లేశ్



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశ్

తాండూరు రూరల్: ప్రజల ఆశయాలు నేరవేర్చడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ మల్లేశ్ ఆరోపించారు. పట్టణంలోని గుర్‌వేద్ స్కూల్లో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల సంఘాలతో కలిసి టీమాస్ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మూడున్నరేళ్లల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమీలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయలేదని, ఉద్యోగ నోటిఫికేషన్ వేయడంలో విఫలమైందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిభ్యులు శ్రీనివాస్, బుస్స చంద్రయ్య, బసయ్య పాల్గొన్నారు.

మండల కమిటీ చైర్మన్‌గా సుధాకర్

టీమాస్ తాండూరు మండల కమిటీ చైర్మన్‌గా ఖాంజాపూర్‌కు చెందిన న్యాయవాది సుధాకర్‌ను నియామించారు. కన్వీనర్‌గా జైపాల్, కో కన్వీనర్‌గా రాజ్‌కుమార్ మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. టీమాస్ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో సమావేశాలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది.

నూతన సంవత్సర శుభాకాంక్షలు: మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్



ప్రసాద్‌కుమార్

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్ నియోజకవర్గ, జిల్లా ప్రజలకు మాజీ మంత్రి జీ.ప్రసాద్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ భగవంతుడు ఆయురారోగ్యాలు, ఆర్థిక పుష్టిని అందించాని కోరారు. ఈ ఏడాదిలో మరిన్ని విజయాలు సాధించి సంతోషంగా గడపాలన్నారు.

కాంగ్రెస్‌లోకి వలసలు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

నవాబుపేట(వికారాబాద్): కాంగ్రెస్‌ను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెపు మల్లారెడ్డి అన్నారు. మాజీ మంత్రి సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డి సమక్షంలో మండలంలోని ఆర్కతల, ఎక్ మామిడి, తదితర గ్రామాల నుంచి భారీగా ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు అప్పుడే విసుగొచ్చిందన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ హయాంలో జరిగిన పనులే దర్శనమిస్తున్నాయన్నారు. వాటిని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ తిరుగులేని శక్తిగా మారనుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రభాకర్, ఎక్బాల్, బాల్‌రెడ్డి, రంగారెడ్డి, కొండయ్య, దేవయ్య, రఫీ, తదిరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు వెంకట్‌రెడ్డి, సంగారెడ్డి, శేఖర్, బ్రహ్మానందారెడ్డి, గోపాల్, శ్రీకాంత్, బందయ్య, తదితరులున్నారు.

కేజీ టూ పీజీ అమలుకు చర్యలు చేపట్టాలి



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నర్సిరెడ్డి

అనంతగిరి(వికారాబాద్): కేజీ టూ పీజీ అమలుకు చర్యలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి అన్నారు. వికారాబాద్‌లో ఉపాధ్యాయుడు కిష్టయ్య పదవీ విరమణ అభినందన సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్టీలో మొత్తం 26 వేల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 26 వేల పోస్టులకు గాను 8వేలు మాత్రమే భర్తీకి బడ్జెట్‌లో 12శాతం పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సీఎం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధికార పత్రిక ప్రధాన సంపాదకుడు మాణిక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, బాబురావు, పవన్‌కుమార్, కరుణాకర్, కిష్టయ్య, రత్నం, వినోద్‌కుమార్, పరమేష్, శ్రీనివాస్, రాములు, రవీందర్, బుచ్చయ్య, అరవింద్, బాలయ్య, బురాన్, సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా..



అన్నదానం చేస్తున్న సులేమాన్

బషీరాబాద్(తాండూరు): హిందు, ముస్లింల స్నేహ భావానికి ప్రతీకగా అయ్యప్ప మాలధారులకు పెద్దేముల్ మండలానికి చెందిన సులేమాన్ ఆదివారం భిక్ష పెట్టించారు. బషీరాబాద్ మండల కేంద్రంలో మీసేవ కేంద్రాన్ని సులేమాన్ నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో 30 మంది మాల ధారణ చేశారు. ఆ స్వాములకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా సులేమాన్ మాట్లాడుతూ హిందువులు, ముస్లిం పండగ రోజుల్లో ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని, అదేబాటలో తాను హిందువులకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్వాములకు అన్నదానం చేశానని అన్నారు. సులేమాన్‌కు స్వాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రవణ్, చందర్, రాఘవేందర్, సునిల్ ప్రసాద్, చందు, మహారాష్ట్ర అంబన్న, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

నగరం కేరింత...



సాక్షి, హైదరాబాద్: నూతన సంవత్సరానికి నగరం సాదర స్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి కొత్త సంవత్సర వేడుకలతో హోరెత్తింది. రాత్రి 12 గంటలు కావడంతోనే ఒక్కసారిగా యువతీ యువకులు జాతీయ జెండాలతో రహదారులపైకి పరుగులు తీశారు. వినువీధుల్లో జాతీయ జెండాలు రెపరెపలాడుతుండగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. సోమవారం తెల్లవారుజాము వరకు యువతీ యువకులు సంతోషంగా గడిపారు. అంతటా యువోత్సాహం వెల్లివిరిసింది. అందంగా అలంకరించిన రంగు రంగుల విద్యుద్దీపాలు, బాణా సంచా వెలుగు జిలుగులు నగరానికి కొత్త కాంతులను అద్దాయి. మరోవైపు అర్ధరాత్రి దాటిన తరువాత కూడా రహదారులపై అనేక చోట్ల రద్దీ నెలకొంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్‌సిటీ, మాదాపూర్, కోఠీ, అబిడ్స్, దిల్‌సుఖ్‌నగర్, తార్నాక, కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట్ తదితర ప్రాంతాల్లో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. రంగులు చల్లుకున్నారు. నగరంలోని అన్ని హోటళ్లు, పబ్బులు, క్లబ్బులు, బార్ అండ్ రెస్టారెంట్‌లు సంగీత నృత్యోత్సవాలతో హోరెత్తాయి. డీజేలు సృష్టించిన సంగీత హోరులో నగరవాసులు తడిసి ముద్దయ్యారు. నగరవాసులు కొందరు కుటుంబాలతో తరలివెళ్లి శివార్లలోని రిసార్టులలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా చేసుకున్నారు. కొత్త సంవత్సరవేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. నగరంలోని అన్ని ఫ్లైఓవర్‌లను మూసివేశారు. విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించారు.

కేక్‌లు, మిఠాయిల అమ్మకాలు

కొత్త సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు కేక్‌లు, మిఠాయిల కొనుగోళ్లతో నగరంలో సందడి నెలకొంది. అన్ని చోట్ల మార్కెట్‌లు కళకళలాడాయి. భారీ సంఖ్యలో కేక్‌ల విక్రయాలు జరిగాయి. స్వీట్‌షాపుల్లోనూ రద్దీ నెలకొంది. కేక్‌ల అమ్మకాలను పెంచుకొనేందుకు పలు బేకరీలు కూల్‌డ్రింక్‌లను ఆఫర్ చేయడంతో చాలాచోట్ల జోరుగా అమ్మకాలు కొనసాగాయి. మరోవైపు బిరియానీ సెంటర్ల వద్ద కూడా అనూహ్యమైన రద్దీ కనిపించింది. అర్ధరాత్రి దాటిన తరువాత కూడా చాలామంది బిరియానీల కోసం బారులు తీరారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో బిరియానీల కోసం జనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పెద్దఎత్తున పార్శిళ్లు తీసుకొని వెళ్లారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పూల బొకేల కొనుగోళ్లకు కూడా గిరాకీ నెలకొంది. మద్యం అమ్మకాలతో వైన్‌షాపులు కిక్కిరిసిపోయాయి. ఒకవైపు కొత్త సంవత్సర వేడుకలు, మరోవైపు ఆదివారం వీకెండ్ కావడంతో నగరంలో ఎక్కడ చూసినా సందడిగా కనిపించింది.

ఆకులే.. కాయలేవీ?

దిగుబడి లేక పత్తి రైతు దిగాలు



ఎన్కేపల్లిలో పచ్చగా ఉన్నా దిగుబడిలేని పత్తి పంట

మోమిన్‌పేట: పత్తి పంటను సాగు చేసిన రైతన్నకు దిగుబడి రాక దిగాలు చెందుతున్నారు. పత్తి పంట అంతా పచ్చని ఆకులతో కళకళలాడుతోంది. కాని ఆకులే తప్ప కాయలు లేవు. ఇలాంటి పరిస్థితినే పలువురు రైతులు ఎదుర్కొంటున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టినా దిగుబడులు రాక తీవ్ర నిరాశకు గురయ్యారు. ఎకరాకు రెండు క్వింటాలు కూడా దిగుబడి రాలేదని రైతన్నలు లబోదిబోమంటున్నారు. ఎప్పుడు చూసినా పచ్చని ఆకులతో కన్పిస్తున్నా కాయలు లేవని రైతులు పేర్కొంటున్నారు. మార్కెట్‌లో పత్తికి రోజు రోజుకు ధర పెరుగుతుండటంతో రైతు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గులాబీ రంగు పురుగు వల్ల ఇలా దిగుబడులపై ప్రభావం చూపిందా?.. లేక నకిలీ విత్తనాల వల్ల ఇలా జరిగిందా తెలియదు కాని రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోయారు. మండలంలో సుమారు 2వేల ఎకరాలలో ఇలాంటి పత్తి రకమే కన్పిస్తోంది. కొన్ని పొలాలలో ఎకరాకు ఎనిమిది క్వింటాళ్ల వరకు దిగుబడులు వస్తే ఇలాంటి పచ్చని ఆకులు ఉన్న పొలంలో రెండు క్వింటాళ్లు కూడా రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. విత్తన కంపెనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విత్తనాలు సరఫరా చసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఉత్తమ రైతుకు సన్మానం



రైతు ప్రవీణ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మంత్రులు

ధారూరు: ఉత్తమ రైతుగా ఎంపికైన ప్రవీణ్‌గౌడ్‌ను ఆదివారం హైదరాబాద్‌లో సన్మానించారు. నగరంలో జరిగిన ఉత్తమ రైతు పురస్కార కార్యక్రమంలో మంత్రులు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటెల రాజేందర్‌లు సన్మానించారు. రైతు ప్రవీణ్‌గౌడ్‌ను శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించి అభినందించారు. కాగా ధారూరులోని తన పొలంలో సేంద్రియం, డ్రమ్ సీడర్ ద్వారా వరినాట్లు, కంది మొక్కలను తీసుకువచ్చి పొలంలో నాటి సాగు చేయడం, పంటల సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని సాధించడంతో వ్యవసాయశాఖ ప్రవీణ్‌గౌడ్‌ను ఉత్తమ రైతుగా ఎంపిక చేసింది. కార్యక్రమంలో ఏడీఏ దివ్యజ్యోతి పాల్గొన్నారు.

సాగు.. సంబురమే!

- ఇక నిరంతరం విద్యుత్ సరఫరా
- నేటి నుంచే అమలు
- రైతులకు కొత్త సంవత్సరం కానుక
- ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపునకు చర్యలు
- భూగర్భ జలాలపై ప్రభావం?



బోరు మోటారు వద్ద రైతు

కుల్కచర్ల: లోవోల్టేజీ, వేళపాలా లేని విద్యుత్ కోతలు, రాత్రి వేళ పొలాల వద్ద జాగారణ లాంటి సమస్యలు ఇక ఉండవు. దేశంలో ఎక్కడా లేని విధంగా సోమవారం నుంచి వ్యవసాయానికి 24గంటల 3 ఫేస్ ఉచిత విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమకు అనువైన సమయంలో పొలం వద్దకు వెళ్లి బోరు మోటార్లను నడిపించుకోవచ్చు. ఇప్పటి వరకు సాగుకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా జరిగేది. పగలు ఇబ్బంది లేకున్నా రాత్రి వేళల్లో రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కావడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు పడ్డ కష్టాలు ఇక పై ఉండవని, బోరు మోటార్ల దగ్గర పడిగాపులు పడాల్సిన అవసరం లేదని అంటున్నారు.

రోజంతా నడిస్తే..

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించనున్న నేపథ్యంతో ఆటో స్టార్టర్లను కచ్చితంగా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. లేకుంటే 24 గంటల పాటు బోరుబావుల్లో మోటార్లు కొనసాగితే నీళ్ల ఎక్కువ శాతం వృథా అయ్యే అవకాశం ఉంది. రోజంతా బోర్లు నడిపితే భూగర్భ జలాలు పడిపోయే ప్రమాదం పొంచి ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అవసరం మేరకు విద్యుత్‌ను వినియోగించుకుంటే ఇటు రైతులకు ఆటు ప్రభుత్వానికి మేలు జరుగుతుంది. ఇంతకు ముందు విద్యుత్ కోతలను అధిగమించేందుకు కొందరు రైతులు డీజిల్ పంపులను వినియోగించారు. దీనివల్ల డీజిల్ కోసం రైతులు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేది. కానిఇక నుంచి డీజిల్ పంపులతో రైతులకు అవసరం ఉండకపోవచ్చు. ఏదేమైనా ప్రభుత్వ ఉద్దేశం బాగున్నా రైతులు విద్యుత్ సద్వినియెగం చేసుకునే విధానంలో 24 గంటల కరెంటు సరఫరా ఫలాలు అందనున్నాయి.

ఆటో స్టార్టర్ల తొలగింపుపై ప్రచారం

నియెజకర్గంలో కుల్కచర్ల, దోమ, గండేడ్, పరిగి, పూడూర్ మండలాలలో చాలా వరకు రైతులు బోరుబావులపైనే అధారపడి పంటలు పండిస్తారు. చెరువులు ఉన్న కొద్దిపాటి మంది రైతులకు మాత్రమే చెరువుల కింద భూము లున్నాయి. అది కేవలం ఒక్క పంటకు మాత్రమే చెరువు నీరు వస్తుంది. బోరు బావులపై ఆధారపడే రైతులు మాత్రమే ఎక్కువగా ఉన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో రైతులకు కరెంట్ సమస్య చాలా వరకు తీరే అవకాశం ఉంది. దీంతో తప్పని సరిగా రైతులు ఆటో స్టార్టలను తొలగించాలని ఇప్పటి వరకే ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు దానిపైనే దృష్టి సారిస్తున్నారు. రైతులు కూడా స్వచ్ఛందంగా ఆటో స్టార్టలను తొలగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ఆటో స్టార్టర్లు తొలగించాలి



గత ప్రభుత్వాలు రైతులను విస్మరించాయి. తెలంగాణ ప్రభుత్వం రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా కానుండటంతో రైతులు ఆటో స్టార్టర్లను వెంటనే తొలగించాలి. ఈ ఆటో స్టార్టర్లు ఉండటం ద్వారా 24 గంటలు మోటార్లు ఆన్‌లో ఉంటే కాలిపోతాయి. దీని ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతాయి. అవసరం మేరకు విద్యుత్ ను వినియోగించుకోవాలి. విద్యుత్ పు పొదుపు చేయాలి

– వీరంపల్లి రాజు, మండల రైతు సమన్వయకర్త

రైతులు సహకరించాలి



రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలి. అప్పుడే 24 గంటల విద్యుత్ అనుకున్న ఫలితాలు సాధిస్తుంది. తప్పని సరిగా ఆటో స్టార్టర్లు తొలగించాలని ప్రచారం ఇప్పటికే చేశాం. మా సిబ్బంది పొలాల దగ్గర తనిఖీలు చేస్తున్నారు. వాటి అసరం రైతులకు లేదు కూడా. అందుకే స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించాలని రైతులను కోరుతున్నాం.

– రవిచంద్ర ఏఈ ట్రాన్స్‌కో కుల్కచర్ల

ముదిరాజ్‌లు సంఘటితం కావాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రమేశ్ తదితరులు

తాండూరు: రాజకీయాలకు అతీతంగా ముదిరాజ్‌లు సంఘటితం కావాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్‌మహరాజ్ పిలుపునిచ్చారు. ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో తాండూరులోని కాళికాదేవి ఆలయంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో రాణించాలని, ముదిరాజ్‌లమంతా ఐక్యతగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. సంఘం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పరిమళ, ముదిరాజ్ సంఘం నాయకులు ఉత్తంచంద్, తాండూరు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు ఎర్రం శ్రీధర్, బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్, వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, కాళికాదేవి ఆలయ చైర్మన్ గిరిధర్, నాయకులు రాందాస్, కృష్ణముదిరాజ్, ఎస్‌పీ రవి, రమేష్, రాములు, ఆకుల రాములు, నారాయణ, నరేందర్, రాము, బంటు మల్లప్ప, కావలి శాంతు తదితరులు ఉన్నారు.

పద్మశాలీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




పరిగిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

పరిగి: పట్టణ పద్మశాలీ సంఘం ప్రధాన కమిటీతో పాటు మహిళా విభాగం సభ్యులు వేరువేరుగా తమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఆదివారం పరిగిలోని ఆ సంఘం కమ్యునిటీ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇదే సమయంలో తమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలు చర్చించారు. ఆ సంఘ సభ్యులు అడ్డెట్ల విజయ్‌కుమార్ కూతురు హిమజ డెంటల్ సర్జరీలో పట్టబద్రురాలైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామస్వామి, సురేష్, రాజ్‌కుమార్, నారాయణ, శ్రీశైలం, బాలస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్‌సీలుగా కొనసాగుతున్నారని తెలంగాణ రాష్ట్రంలోనూ రజకులను ఎస్‌సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రజక ఎస్సీ సాధన సమితి కన్వీనర్ శ్రీలక్ష్మీ ప్రభుత్వాన్ని అన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ రజక ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ శ్రీలక్ష్మీ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో చేపట్టిన పాదయాత్ర ఆదివారం హైదరాబాద్ చేరుకుంది. ఈ సందర్భంగా లోయర్ ట్యాంక్‌లోని తెలంగాణ రజక(ధోబి)అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆమెకు సభ ఏర్పాటు చేశారు. రజక(ధోభి)అభివృద్ధి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం.అంజయ్య, గ్రేటర్ చైర్మన్ నర్సింహ, సంఘం ప్రధానకార్యదర్శులు ఎన్.సత్యనారాయణ, చంద్రమోహన్, జాపల్లి రాజశేఖర్, రాజు, హరినాథ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ..సామాజికంగా, ఆర్థికంగా వెనుకపడిన రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అనేక దశాబ్దలుగా చాకలి ఐలమ్మ అందించిన స్ఫూర్తితో పోరాడుతున్నామని, గల్లీ నుండి ఢిల్లీ దాకా సమస్య పరిష్కారం కోసం ఉద్యమించామన్నారు. రజకులు విద్యా, సంక్షేమ పథకాలు, రి జర్వేషన్లు దక్కక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ పేరుతో రజక సంక్షేమ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. శ్రీలక్ష్మీ మాట్లాడుతూ..రజక జాతి అన్ని రంగాల్లో వెనకపడి ఉందని, రిజర్వేషన్లు దక్కక అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. 18రాష్ట్రాల్లో రజకుల ఎస్సీలుగా గుర్తింస్తుండగా, తెలంగాణలో బీసీలుగా పేర్కొంటూ వారికి అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పాలకులు న్యాయమైన డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు. రజకుల న్యాయబద్ధమై డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు.



శ్రీలక్ష్మీని సన్మానిస్తున్న రజకసంఘం నేతలు

12
మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



మక్కలు నేలపాలు

నవాబుపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యసాయ సహకార సంఘంలో కొనుగోలు చేస్తున్న మక్కలు పూర్తిగా నేల పాలవుతున్నాయి. ప్రభుత్వం చిరిగిన బార్దాన్ (సంచులు)ని పంపడంతోనే సంచుల నుంచి మక్కలు కారిపోతున్నాయి. నాణ్యత లేని, చిరిగిన సంచులు పంపుతున్నారు. తద్వారా ప్రభుత్వానికి నష్టం కలుగుతోంది. అధికారులు స్పందించి నాణ్యత కలిగిన సంచులు పంపాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మర్పల్లి: మండల కేంద్రంలోని నీలిశిరి స్వామి ఇంట్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 మంది అయ్యప్ప స్వాములు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాటలు పాడుతూ పూజలు చేశారు. 18 మెట్లపై ద్వీపాలు వెలిగించి గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రవీందర్, మధుసుదన్ రెడ్డి, శ్రీనివాస్, బస్వరాజ్, ప్రవీణ్ గౌడ్, రాజుగౌడ్, కత్తి స్వాములు రాజు, గణేష్, రమేష్, నరేందర్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు



పూజలో పాటలు పాడుతున్న స్వాములు

పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలి: టీడీపీ

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని టీడీపీ మండల అధ్యక్షుడు సిరాజోద్దీన్ డిమాండ్ చేశారు. మండలంలోని ఇజ్రాచిట్టంపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ముప్పై ఏళ్ల కిందటే మండలంలో పాల శీతలీకరణ కేంద్రం ఉండేదని, ప్రస్తుతం నిరాధరణకు గురైందని, దీంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ఇంటికో గేదెను అందిస్తామని ప్రకటించిందన్నారు. మోమిన్‌పేటలో మదర్ డెయిరీకి చెందిన స్థలం ఉందని అందులో పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, విజయ్‌కుమార్, గోపి, వసియోద్దీన్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గ్రామాభివృద్ధే ధ్యేయం: సర్పంచ్

బంట్వారం: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు బంట్వారం సర్పంచ్ చంద్రకళ తెలిపారు. తన పదవీ కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, వీధి లైట్లు, తాగునీటి సరఫరాకు అంత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధిలో మరింతగా ముందుకు వెళుతామన్నారు. దాదాపు తన నాలుగున్నరేళ్ల పదవీ కాలం సంతృప్తికరంగా ముగిసిందన్నారు.

వింత ఆకారంలో లేగదూడ జననం



వింత ఆకారంగా జన్మించిన దూడ

ధారూరు: మండలంలోని మోమిన్‌కలాన్‌లో ఓ రైతుకు చెందిన గేదె వింతైన దూడకు జన్మనిచ్చింది. ఆ దూడ జన్మించిన వెంటనే మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కోటపు మణెయ్య గేదె శనివారం అర్ధ రాత్రి ఓ దూడకు జన్మనిచ్చింది. నిశితంగా దానిని పరిశీలించిన రైతు దూడకు రెండు ముఖాలు, ఆరు కాళ్లు, నాలుగు చెవులు, నాలుగు ముక్కులు ఇలా అవయవాలు ఉండడంతో అవాక్కయ్యాడు. ఆదివారం ఉదయం ఈ విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు, రైతులు తండోప తండాలుగా వచ్చి మృతి చెందిన దూడను చూసి ఆశ్చర్యపోయారు. గేదె దూడకు జన్మనివ్వడం, దూడ అవయవాలను చూసిన వారంతా కలికాలమని వాపోవడం గమనార్హం.

ఇంటర్వ్యూ



యజ్ఞశ్రీ
ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్

అంశం: పాఠశాల నిర్వహణ



ప్రశ్న: మోడల్ స్కూల్లో ఏ తరగతి నుంచి ఏ తరగతి వరకు ఉంది?
జవాబు: నవాబుపేట మోడల్ స్కూల్లో 6 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉంది.
ప్రశ్న: ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?
జవాబు: ఇంటర్ మొదటి సంవత్సరంలో 135 మంది, రెండో సంవత్సరంలో 93 మంది విద్యార్థులు ఉన్నారు.
ప్రశ్న: గతేడాది ఇంటర్‌లో ఎంత శాతం ఉత్తీర్ణత వచ్చింది?
జవాబు: గతేడాది 95 శాతం ఉత్తీర్ణత సాధించాం.
ప్రశ్న: ఈ ఏడాది ఎంత శాతం ఉత్తీర్ణత వచ్చే అవకాశం ఉంది?
జవాబు: ఈ ఏడాది ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేస్తున్నాం.
ప్రశ్న: ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?
జవాబు: నిర్వహిస్తున్నాం. ఉదయం 7.30 నుంచి సాయంత్రం 7.30 వరకు పాఠశాల నడుపుతున్నాం. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.
ప్రశ్న: విద్యార్థులకు మీరిచ్చే సలహా?
జవాబు: విద్యార్థులు తప్పకుండా పాఠశాలకు రావాలి. ఉపాధ్యాయులు చెప్పేలా నడుచుకుంటే అభివృద్ధితో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు. ప్రణాళికా బద్ధంగా చదవాలి. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

– నవాబుపేట:

More transpiration leads more rainfall



Sura Satyanarayana

Principal,
Minority Residential School,
Serilingampally

10th Class Special

Biology (EM)

TRANSPORTATION
THE CIRCULATORY SYSTEM

1 Mark Questions

1. **Observe the given information and answer the question.**

Student	Heartbeat	Pulse rate
Raju	72	72
Ravi	72	72

What is relationship between heartbeat and pulse rate?

A. Both Raju and Ravi's heartbeat and pulse rate equal.

2. **Write the relation between transpiration in plants and rainfall?**

A. 1) Plants release water in the form of water vapour through transpiration which helps to form clouds.
2) When air currents bring air near to clouds, it becomes fully saturated and come down as rain.
3) So more transpiration leads more rain fall.

3. **The lumen size is bigger in vein when compared with artery. Why?**

A. 1) The lumen size of veins is bigger because transportation of more blood volume without any pressure.
2) Besides, the valves occupy space inside veins.

4. **Artery walls are strong and elastic. Why?**

A. Arteries carry blood from heart to different parts of the body. Heart pumps the blood into arteries with a pressure. To withstand the increase in the pressure, the artery walls are strong and elastic.

5. **Which is the largest artery in the body? Why is it big in size?**

A. 1) The largest artery in the body is Aorta.
2) The aorta is big in size because it has to supply oxygenated blood to all the parts of the body except lungs.

Important 2 Marks Questions:

1. Write the differences between right auricle and left auricle?
2. Cockroach has open circulatory system. Why do we call it as open circulatory system? Mention any two animals that have open circulatory system?
3. After learning about blood circulatory system, what changes would you like to bring in your food habits?
4. What happens if the transpiration doesn't takes place in plants?
5. What questions do you pose to your teacher to understand "Blood clotting"?
6. If you get a chance to meet cardiologist, what questions you ask about the problems related heart?
7. Draw the block diagram of double circuit circulation.
8. After knowing about circulatory system, what precautions you would suggest to your elders about edema?


Important 4 Marks Questions

1. Examine the information given below and then write answer to the questions.

Person	Occupation	Age	B.P Reading	Remarks
Ramulu	Farmer	38	120/80	Normal B.P.
Srilatha	Housewife	62	150/120	High B.P.
Prakash	Business man	42	140/110	High B.P.
Kalpana	Teacher	35	90/70	Low B.P.

i) Is there any relation between age and blood pressure? Explain.
ii) What are the effects of high blood pressure?
iii) What are the effects of low blood pressure?
iv) What represent numerator and denominator in B.P. reading?

2. We know that roots absorb water with minerals from soil. Root hair plays an important role in absorbing water. Explain how plants absorb water through root hair.
3. If the valves in veins of the legs fail to stop the flow of blood, what could be the consequences of this failure?
4. How can you prove that the water transport through the xylem?
5. Draw a block diagram to explain single and double circulation. Write differences between them.
6. Observe the Heart diagram and answer the following questions.



i) Write the parts of A, B, C, D, E, F.
ii) Name the blood vessed that carries deoxygenated blood to chamber A
iii) Name the blood versel that carries oxygenated blood to chamber "B"

Choose the correct answer

1. The term "cardiac" refers to which organ?
1) Heart 2) Vein
3) Lymph 4) Capillary
2. On which side of the human heart is low in oxygen?
1) Left ventricle 2) Right auricle
3) Right ventricle 4) Both 1 and 2
3. Which structures of the heart control the flow of the blood?
1) Arteries 2) Veins
3) Valves 4) Capillaries
4. Which of the following opinions is correct?
1) Ravi said xylem and phloem cells are arranged one upon the other to form a tube like structure
2) John said, xylem and phloem are not separate tube like structures
3) Salma said, xylem and phloem cells connect together to form a tube like structure
4) Hari said, because of its shape xylem and phloem cells said to be tube like structures
5. An Aphid pierces its proboscis into the ___ to get plant juices.
1) Xylem 2) Phloem
3) Cambium 4) Vascular bundle
6. Heart is most important part in transport system. For smooth functioning of heart one should:
1) Take nutritious food
2) Do exercise daily
3) Habituated to smoking 4) 1, 2
7. The membrane that covers the lungs is "Pleura". The two layered membrane that covers the heart is:
1) Pleura 2) Pericardium
3) Cerebro spinal 4) Sclera
8. The word "pulmonary" refers to:
1) Heart 2) Lungs
3) Kidneys 4) Liver
9. The valves that present between right atrium and right ventricle are:
1) Bicuspid valves
2) Tricuspid valves
3) Pulmonary vales
4) Mitral valves
10. The valves that present between left atrium and left ventricle are:
1) Mitral valves
2) Tricuspid valves
3) Pulmonary valves
4) Aortic valves
11. Lower part of the legs of Raju was swollen due to overnight journey in sitting position without moving. This stage is called:
1) Hypoxia 2) Hyperemia
3) Edema 4) Clotting of blood
12. The pulse rate of children over 10 years and adults including senior citizens is:
1) 70 -10 2) 60 -110
3) 80 - 120 4) 90 - 120
13. The pulse rate of well trained adult athletes is:
1) 40 - 60 2) 60 - 100
3) 70 - 130 4) 90 - 120
14. Stethoscope was discovered by:
1) Calvin 2) Laennec
3) William Harvey 4) Landsteiner
15. The largest artery in our body is:
1) Pulmonary artery 2) Cardiac artery
3) Aorta 4) Inferior artery
16. The blood vessels which collect blood from upper parts (head) of the body are:
1) Superior vena cava
2) Inferior vena cava
3) Pulmonary veins 4) Cardiac veins
17. The whole processes of cardiac cycle is approximately completed in:
1) 0.8 sec 2) 0.9 sec
3) 0.10 sec 4) 0.11 sec
18. The liquid portion of the blood with nutrients that flows out of capillaries is:
1) Tissue fluid 2) Serum
3) Plasma 4) Trambin
19. The natural protoplasmic movements seen in amoeba are:
1) Drownian movements
2) Brownian movements
3) Peristaltic movements
4) Ciliated movement
20. The first eucoelomate animals are:
1) Platy helminthes 2) Nematy helminthes
3) Annelids 4) Arthropods
21. Open type of circulatory system is present in:
1) Cockroach 2) Earth warm
3) Humans 4) Frog

KEY

1) 1 2) 4 3) 3 4) 3 5) 2 6) 4
7) 2 8) 2 9) 2 10) 1 11) 3 12) 2
13) 1 14) 2 15) 3 16) 1 17) 1 18) 1
19) 2 20) 3 21) 1

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యదరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి 2) డి 3) ఎ 4) డి 5) ఎ
6) డి 7) డి 8) బి 9) డి 10) ఎ
11) బి 12) ఎ 13) ఎ 14) డి 15) సి
16) ఎ 17) డి 18) బి 19) డి 20) బి
21) బి 22) ఎ 23) బి 24) ఎ 25) సి
26) బి 27) డి 28) సి 29) ఎ 30) సి
31) బి 32) డి 33) డి 34) డి 35) సి
36) ఎ 37) బి 38) ఎ 39) ఎ 40) బి
41) డి 42) సి 43) బి

గతంలో వచ్చిన ప్రశ్నలు


1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు


1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - సోషల్ స్టడీస్
ప్రత్యేకం

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు జవాబు: 28


ఫొటోలకు పోజిస్తున్న యువతీ యువకుడు


ప్రాజెక్టులో జోరుగా బోటింగ్

జోరుగా.. హుషారుగా..

కోట్‌పల్లికి భారీగా పర్యాటకుల రాక • వివిధ ఆటలతో సందడి

ధారూరు మండలం కోట్‌పల్లి ప్రాజెక్టు వద్దకు ఆదివారం భారీగా పర్యాటకులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి కుటుంబాలతో సహా వచ్చి బోటింగ్ చేయడం, సెల్ఫీలు దిగడం, వినూత్న రీతిలో ఫొటోలకు పోజులివ్వడం కన్పించింది. బస్సులు, కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలు వందల సంఖ్యలో వచ్చాయి. వన భోజనాలు చేసిన పర్యాటకులు సాయంత్రం వరకూ ప్రాజెక్టు దగ్గరే సేదతీరారు. - ధారూరు:


ప్రాజెక్టులో యువతుల ఆహ్లాదం


యువతీ, యువకుల ఆనందహేల..


ఒకరిపై ఒకరు నీళ్లు చల్లుకుంటున్న యువతులు

అనంతగిరికి పోటెత్తిన భక్తులు


ఆలయం వెలుపల భక్తులు


ఆలయంలో భక్తుల సందడి

అనంతగిరి:వికారాబాద్ సమీపంలోని అనంతగిరిగుట్టకు ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు బారులు తీరి స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో సాయంత్రం వరకు తిరుగుతూ ఆనందంగా గడిపారు.

స్వామి వారి సేవలో ఆర్‌టీఐ కమిషనర్

అనంతపద్మనాభస్వామిని రాష్ట్ర ఆర్‌టీఐ కమిషనర్ బుద్ధ మురళి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక అర్చనలు చేపట్టి ఆలయ విశిష్టతను, స్థల ప్రాముఖ్యతను, స్వామి వారి మహాత్యాన్ని వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం తరుపున శాలువాతో ఘనంగా సన్మానించారు.


అనంతపద్మనాభుని సేవలో ఆర్‌టీఐ కమిషనర్


స్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులు

కేకులకు భలే గిరాకీ


ఓ బేకరీలో కేక్‌ల విక్రయం..


ఆకర్షణీయమైన కేకులు

వికారాబాద్ అర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని పలు బేకరీల్లో కేకులకు భలే గిరాకీ ఏర్పడింది. రెండు మూడు రోజుల నుంచే కేకులకు ముందస్తు ఆర్డర్లు ఇచ్చిన యువకులు ఆదివారం సాయంత్రం తీసుకెళ్లారు. దీంతో బేకరీలు, స్వీట్ హౌస్‌ల్లో జనాల సందడి కనిపించింది. పట్టణంలోని మద్యం షాపులు సైతం జనాలతో రద్దీగా కనిపించాయి. మద్యం దుకాణాలను రాత్రి 10 గటంలకే మూసి వేయాలని పోలీసులు చెప్పడంతో యువకులు సాయంత్రం నుంచే మద్యం కొనుగోలు చేశారు. చికెన్ షాపుల వద్ద కూడా జనాలు బారులు తీరారు. కొత్త సంవత్సరం వేడుకలకు యువత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.


నూతన సంవత్సరం కోసం కేకుల తయారీ..


వైన్స్ దుకాణం వద్ద సందడి..





బొంరాస్‌పేట: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి శివారులో గుర్తు తెలియని వ్యక్తులు కాలం చెల్లిన మందులను పడేశారు. మందులపై ఎక్స్‌పైరీ డేట్ 2012 ఉంది. ఈ నేపథ్యంలో ఇక్కడ కాలం చెల్లిన మందులు వినియోగిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా వైద్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

పేదలకు ఉచిత వైద్యసాయం



మాట్లాడుతున్న మురహరి

కొడంగల్: నియోజకవర్గంలోని పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, కార్యదర్శి మురహరి వశిష్ట, సీనియర్ క్లబ్ మెంబర్ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. ఆదివారం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో అడ్వయిజరీ కమిటీ రీజియన్ సమావేశం జరిగింది. గుర్మిట్కల్, కొడంగల్, తాండూరు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా రీజియన్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు పురోహిత్, రమేష్‌చంద్ర పండిత్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిస్వార్థంతో పేదలకు సేవ చేస్తున్నట్లు చెప్పారు. అంధత్వ నివారణ కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.

కొడంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం, రక్తదాన శిబిరం, ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం, మొక్కలు నాటడం, చెవిటివారికి వినికిడి మిషన్ల పంపిణీ, వైద్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.

కంప్యూటర్ కోర్సులో విద్యార్థులకు పరీక్షలు



కొడంగల్ రూరల్: పట్టణంలోని అనూస్ కంప్యూటర్స్‌లో ఆరునెలలుగా ఉచితంగా శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఆదివారం మండల కేంద్రం లోని కృష్ణవేణి పాఠశాలలో పరీక్షలు రాశారు. విద్యార్థులు పీజీడీసీఏ, డీటీపీ, హార్డ్‌వేయిర్, అకౌంటింగ్ ప్యాకేజ్ తదితర కోర్సుల్లో శిక్షణ పొందారు. 5న ఫలితాలు వెల్లడించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు పద్మనాభరెడ్డి, తాండూ రు, కోస్గి సెంటర్ల శిక్షకులు కుమార్, మోహన్, ప్రభాకర్ తెలిపారు.

ఆలయానికి స్థలం కేటాయించండి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న స్వాములు

కొడంగల్: పట్టణంలో ఆయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కొడంగల్ శివారులో ఉన్న తాండూరు, కోస్గి, పరిగి పట్టణాల్లో ఆయ్యప్ప స్వామి ఆలయాలు ఉన్నట్లు తెలిపారు. కొడంగల్‌లో మాత్రం ఇప్పటివరకు దేవాలయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో వందల మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరిస్తున్నారని, ఈనేపథ్యంలో వెంటనే ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వం, దాతలు, భక్తులు అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు కోరారు.

Zone Guide

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడంగల్: పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నీలి కులస్తుల క్యాలండర్‌ను పట్టణ సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్ ఆవిష్కరించారు. నీల కుల కమిటీని మొదటిసారి ఏర్పాటు చేసిన సంఘం సభ్యులు క్యాలెండర్‌ను ముద్రించారు. నాయకులు సర్పంచ్‌ను ఆహ్వానించి తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నీలి కులస్తుల కోసం కమ్యూనిటీ భవనం ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు రూ.15 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అధ్యక్షుడు మేడిపల్లి చంద్రప్ప, ఉపాధ్యక్షుడు దుబ్బాస్ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి కిష్టయ్య, వార్డు సభ్యులు జగదీష్, నర్సింగ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు మురహరి వశిష్ట, నాయకులు నగేష్, ఆనంద్, అశోక్, ఆనంద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

బొంరాస్‌పేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, సహాయకులు(ఆయా) పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ జయరాంనాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని తుంకిమెట్ల, లింగన్‌పల్లి గ్రామాల్లో టీచర్ పోస్టులు, సాలీండాపూర్, జానకంపల్లి, భోజన్నగడ్డ తండాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారు సంబంధిత సూపర్‌వైజర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సమస్యల పరిష్కారమే జేఏసీ లక్ష్యం

దౌల్తాబాద్: ప్రజా సమస్యల పరిష్కారమే టీజేఏసీ లక్ష్యమని ఆ సంఘం నియోజకవర్గ చైర్మన్ అంగడిరాయిచూర్ కిష్టప్ప పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఈర్లపల్లిలో గ్రామ టీజేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన జేఏసీ స్వరాష్ట్రంలోనూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని చెప్పారు. స్వరాష్ట్రంలో ఏళ్లు దాటినా ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం దారుణమని మండిపడ్డారు.

ఇప్పటినుంచి క్షేత్రస్థాయిలో సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఇంటికొకరిని అరెస్టు చేయిస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కార్ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ పులీందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామ టీజేఏసీ గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, అధ్యక్షుడిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా అశోక్, శ్రీకాంత్, కార్యదర్శులుగా రాజు, ఖజాను ఎన్నుకున్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు



న్యూస్ బాక్స్

నూతన సంబరాలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: మండలంలో వివిధ గ్రామాల్లో యువత, విద్యార్థులు, నాయకులు నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. బేకరీలు కేకుల కొనుగోళ్లతో కిక్కిరిసిపోయాయి. మండల కేంద్రంలో టీఆర్‌ఎస్‌నాయకులు కేక్ కట్ చేసి పంచుకున్నారు. అయితే, సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు.

కేసీఆర్‌ది జనరంజక పాలన



బొంరాస్‌పేట:రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఆదర్శమైన సంక్షేమ పథకాలతో గుర్తింపు తీసుకొచ్చారని చెప్పారు. నేటినుంచి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, గొల్లకురుమ సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు యాదగిరి, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

లోకల్ వాయిస్

సమస్యలు పరిష్కరించాలి



బొంరాస్‌పేట: మాది మండలంలోని బాపన్‌చెరువు తండా. తండాలోని సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పినా స్పందించడం లేదు. తాగునీటి పంపు చెడిపోయి రోజులు గడుస్తుండడంతో ఇబ్బందులు ఎదర్కొంటున్నాం.

-జైపాల్, బాపన్‌చెరువుతండా

స్వయం ఉపాధి రుణాలివ్వాలి



మండల పరిధిలో 2016–17, 2017–18 సంవత్సరానికి సంబంధించి నిరుద్యోగులకు మంజూరైన స్వయం ఉపాధి రుణాలను వెంటనే అందివ్వాలి. ఏడాది పూర్తయినా 2016కు సంబంధించి రుణాలు అందలేదు. 2017కి సంబంధించి ఇంటర్వ్యూలు సైతం పూర్తయ్యాయి. ఇప్పటివరకు అందలేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

-వెంకటయ్య, బొంరాస్‌పేట



వేలాడుతున్న యమపాశాలు!

బొంరాస్‌పేట: ఓపక్క ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు అందిస్తున్నా ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని కొన్ని గ్రామాల్లో పొలాల్లో వేలాడుతున్న కరెంట్ తీగలు తీవ్ర భయాందోళనను కలిగిస్తున్నాయి. విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో చేతికి అందే ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలి.

స్వామి శరణం.. అయ్యప్ప శరణం



పడి వెలిగిస్తున్న స్వాములు



అభిషేకం చేస్తున్న కన్నెస్వామి

కొడంగల్:పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా జరిగింది. కొడంగల్‌కు చెందిన కన్నెస్వామి అరిగె అనంతప్రసాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గురుస్వాములు పాండురంగం, ఉమాపతిగౌడ్ పడిపై గణపతి, అయ్యప్ప, కుమారస్వామిని ప్రతిష్టించారు. మణికంఠ స్వామికి భక్తి శ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. నియోజకవర్గంలోని కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. గురుస్వాములు, కన్నెస్వాములతో పాటు వందల మంది భక్తులు అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్నారు. గణపతి పూజ, పడిపూజ, అభిషేకం, నైవేద్యం, మంగళహారతి తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పరిగి నుంచి వచ్చిన భజనబృందం సభ్యులు అయ్యప్ప స్వామి భక్తి పాటలను ఆలపించారు. అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు గోపాల్, బుక్క విజయ్‌కుమార్, నర్సిరెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతర



స్వామివారి దర్శనం కోసం భక్తుల క్యూ



జాతరలో తోలుబొమ్మలాట

బొంరాస్‌పేట: దుద్యాల శివారులోని కృష్ణగిరిలో వెలిసిన శ్రీకృష్ణస్వామి 15వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు రెండో రోజు ఆదివారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున లంకాదహనం, ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం పెరుగుబసంతం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. జాతరలో జుంటుపల్లి తోలుబొమ్మల కళాకారులు నిర్వహించిన మైరావణ చరిత్ర, లంకాదాహనం అంశాలపై తోలుబొమ్మలాట, వీడియో చిత్ర ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నాయి. దేవాలయ కమిటీ సభ్యులు రాంసింగ్, కృష్ణ, హన్మంతు, ప్రతాప్‌సింగ్, కేశవులు, వెంకటయ్య, నాయకులు దుద్యాల ఎల్లప్ప, మాసుల చిన్నసాయన్న, సాయిలు, ఆలయ పూజారులు విశ్వనాథం, శ్రీనివాస్ ఉన్నారు.

మత్స్యకార మహాగర్జనను జయప్రదం చేయండి

తాండూరు టౌన్ : ఈనెల 5, 6 వ తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించనున్న మత్స్యకార మహాగర్జనను జయప్రదం చేయాలని మత్స్యకారులు, మ త్స్యకార్మిక సంఘం ప్రతినిధులు ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చా రు. మత్స్య వృత్తి రక్షణ, మత్స్యకారుల సంక్షేమం, సామాజికాభివృద్ధి కో సం నిర్వహించనున్న ఈ మహాసభలో రాష్ట్ర నలుమూలల నుంచి సం ఘం ప్రతినిధులు హాజరవుతారన్నారు. కావున మత్స్యకార్మికులంతా సం ప్రదాయబద్ధంగా వలలు, బుట్టలు, వృత్తి పరికరాలతో పాల్గొని జయ ప్ర దం చేయాలని కోరారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, రాము, నర్సిములు, ఆంజనేయులు, శేఖర్, మల్లేశం ఉన్నారు.

రోహిత్‌రెడ్డిపై అట్రాసిటీ కేసును ఉపసంహరించుకోవాలి

తాండూరు రూరల్: యంగ్ లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డిపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం డీఎస్పీ రామచంద్రుడికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల ఉచ్చులో పడి దళిత సోదరులు అన్యాయపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా రోహిత్‌రెడ్డి ప్రజాసేవ చేస్తున్నారని తెలిపారు. ఒక ఎమ్మెల్యే అభ్యర్థిపై ఓర్వలేక కొందరు నాయకులు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఒత్తిళ్లతో రోహిత్‌రెడ్డిపై బిజ్వార్ గ్రామ సర్పంచ్ సాయిలు పెట్టిన కేసు అన్యాయమని తెలిపారు. దళితుల అభివృద్ధికి రోహిత్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. పోలీసులు కూడా నిజ నిర్ధారణ చేయకుండా వెంటనే కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. డీఎస్పీని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు పటేల్ కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అరవింద్‌కుమార్,వెంకటయ్య ఉన్నారు.

ఇంటర్వ్యూ

రాజేందర్‌రెడ్డి
భూప్రక్షాళన
ఇన్‌చార్జి తహసీల్దార్,
బొంరాస్‌పేట



బొంరాస్‌పేట: భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహించిన భూప్రక్షాళన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించామని ఇన్‌చార్జి తహసీల్దార్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారని చెప్పారు.

ప్రశ్న: భూ ప్రక్షాళన కార్యక్రమం ఎలా జరిగింది?

జవాబు:రెండు నెలలుగా మండలంలో భూ ప్రక్షాళన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాం.

ప్రశ్న: ఎన్ని గ్రామాల్లో జరిగింది?

జవాబు: మండలంలోని 26 రెవెన్యూ గ్రామాలు, 4 అనుబంధ గ్రామాలతోపాటు 70 తండాలకు సంబంధించి రైతుల భూ సమస్యలను, రెవెన్యూపరమైన సమస్యలను పరిష్కరించాం.

ప్రశ్న: ఎలాంటి సమస్యలు పరిష్కరించారు?

జవాబు: విరాసత్‌లు, పట్టాలు, ఆధారాలను బట్టి ఆర్ఓఆర్ అమలు, తప్పుడు పట్టాలు, ఆన్‌లైన్ పట్టాల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దాం.

ప్రశ్న: ఇంకా ఎన్ని గ్రామాల్లో మిగిలింది?

జవాబు: చివరి దశలో ఉన్న భూ ప్రక్షాళన మండలంలోని దుద్యాల, అల్లిఖాన్‌పల్లి, ఏర్పుమళ్ల, బొంరాస్‌పేట గ్రామాల్లో కొనసాగుతుంది. మరో రెండు రోజుల్లో పూర్తి కానుంది. ఏమైనా భూసంబంధ సమస్యలు ఉంటే రైతులు ఫిర్యాదు చేసుకుంటూ పరిష్కరిస్తాం.

హలో సాక్షి..
పరిగి: 90102 99041, 94900 20475,
గండేడ్: 94418 34777
కుల్కచర్ల: 96661 51575
దోమ: 9490728922
పూడూరు: 98490 79773

సాక్షి వికారాబాద్
సోమవారం | జనవరి | 1 | 2018
మన పరిగి



పల్లె.. సమస్యల ముల్లె

కనీస సౌకర్యాలకు నోచుకోని రేగడిమామిడిపల్లి
- పట్టించుకోని పాలకులు
- సమస్యల మధ్యే జీవనం
- నేటికీ మట్టి రోడ్డే దిక్కు
- బస్సుకు నోచుకోని గ్రామం
- ఎన్నికల బహిష్కరణే శరణ్యం: గ్రామస్తులు



రేగడిమామిడిపల్లికి వెళ్లే దారి దుస్థితి

'గ్రామంలో ఎటు చూసినా సమస్యలే.. కనీసం మౌలిక వసతులకు నోచుకోని పల్లె.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీటీ రోడ్డు వేసిన దాఖలాలు లేవు.. అభివృద్ధి ఎరుగం.. ఏళ్లు గడుస్తున్నా సమస్యలు తీరడంలేదు.. ఎన్నికల వేళ ప్రజాప్రతినిధులు వచ్చి హామీలు గుప్పిస్తున్నారే తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలేదు. ఇలా అయితే ఈసారి సాధారణ ఎన్నికలను బహిష్కరిస్తాం' అని రేగడి మామిడిపల్లి గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. - పూడూరు

అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది రేగడి మామిడిపల్లి. చన్గోముల్ నుంచి గ్రామానికి రావాలంటే మూడు కిలోమీటర్లు గుంతల మయమైన కంకర రోడ్డే దిక్కు. వర్షం వస్తే గ్రామం చుట్టూ వరదనీరు వచ్చి చేరుతుంది. గ్రామమంతా జలమయంగా మారుతోంది. గత ఏడాది రాష్ట్ర రవాణా శాఖ మంత్రి గ్రామానికి వచ్చిన సమయంలో బీటీ రోడ్డు చన్గోముల్ సమీపంలో బ్రిడ్జిని నిర్మించడంతో పాటు గ్రామానికి ఆర్టీసీ బస్సును నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాని నేటికీ అమలు కావడంలేదు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తమ నిధుల నుంచి అభివృద్ధికి 15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కాని చర్యలు కనిపించడంలేదు.


రాకపోకలకు ఇబ్బందులే...

రేగడిమామిడిపల్లి చుట్టూరా వాగు వెళ్తుంది. గ్రామం చుట్టూ రేగడిపొలాలు ఉన్నాయి. కూరగాయ పంటలు, క్యారెట్, టమాటా, వంకాయ, తదితర పంటలను సాగుచేస్తుంటారు. రైతులు తాము పండించిన పంటలను మార్కెట్‌కు తరలించాలంటే రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో నుంచి పంటలు ఇంటికి తేలేని పరిస్థితి ఉంది. అంతా రేగడిపొలాలు కావడంతో వర్షం పడితే బురదమయంగా మారుతుంది. బీటీ రోడ్డు వేస్తే అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతున్నారు చేవెళ్ల మండలం రేగడిఘణాపూర్ మీదుగా పంటలను మార్కెట్‌కు తరలిస్తున్నమని తెలిపారు.

ఎన్నికలు బహిష్కరిస్తాం..

యేళ్లు గడుస్తున్నా సమస్యలు తీరడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే సాధారణ ఎన్నికలు ఎప్పుడొచ్చినా వాటిని బహిష్కరిస్తామని చెబుతున్నారు. మా ఓట్లు అభివృద్ధికి పనికి రానప్పుడు నాయకులకు ఓట్లు వేసి ఏంటి లాభమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మంది ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రభుత్వాలు మారినా మా గ్రామ ప్రజల బతుకులు మారడం లేదని పేర్కొంటున్నారు.

చిన్నప్పటి నుంచి ఇదే పరిస్థితి



చిన్నప్పటి నుంచి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూస్తున్నారు. పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మాలంటే రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు..

–సదాశివరెడ్డి, రేగడిమామడిపల్లి

అందరికీ ఇబ్బందులే..



మూడు కిలోమీటర్లు నడవాలంటే నరకయాతనే. నెత్తిపై బరువులతో గ్రామానికి వెళుతున్నాం. 30 ఏళ్ల కింద ఉన్న పరిస్థితే నేటికీ ఉంది. గ్రామానికి బీటీ రోడ్డు తప్పనిసరి. బస్సు లేక ఇబ్బందులు తప్పడం లేదు.

–పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్

అభివృద్ధికి నోచుకోవడం లేదు



మండల సమావేశాల్లో గ్రామ సమస్యలను ప్రస్తావించినా స్పందన లేదు. గవర్నర్‌ను కలిసినా సమస్యలు పరిష్కారం కావడం లేదు. ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులకు లేఖలు రాసినా స్పందన లేదు.

–వీబీఆర్ నరోత్తం,సర్పంచ్ రేగడిమామిడిపల్లి

న్యూస్ బాక్స్

సేవ్యనాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు

కుల్కచర్ల: పురుగు మందుతాగి ఆత్మ హత్య చేసుకున్న ముజాహిద్‌పూర్ రేషన్ డీలర్ సేవ్యనాయక్ కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సేవ్యనాయక్ భార్య లక్ష్మికి అందజేశారు. కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందే విధంగా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జుకారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్, నాయకులు పరిగి రాజు, పులింగ వెంకటేష్, రతన్‌సింగ్, వెంకట్‌నాయక్, దోమ మండల విద్యాధికారి హరిశ్చందర్ తదితరులు ఉన్నారు.

పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి



రైతుకు స్ప్రింక్లర్లు అందిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి

దోమ: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గప్రసన్న సూచించారు. మండలంలో 50 శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లకు దరఖాస్తులు చేసుకోగా వారికి ఆదివారం అందించారు. ఆమె మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై మొత్తం 9 మంది దరఖాస్తు చేసుకుకోగా వారికి 5 స్ప్రింక్లర్లు, 25 పైపులు అందించామన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ

- పరిగి అధ్యక్షుడిగా సోమ రమేష్‌కుమార్
- ప్రధాన కార్యదర్శిగా ఎదిరే కృష్ణ
- ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం



ప్రమాణ స్వీకారం చేసిన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం

పరిగి: ఆర్యవైశ్య సంఘం పరిగి శాఖ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం పరిగిలో ఘనంగా నిర్వహించారు. నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. సంవత్సర కాలంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా సోమ రమేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎదిరే కృష్ణ, కోశాధికారిగా సనాపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి మధుసూదన్, చెన్నారపు మల్లేశం, కారుకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఆకారపు వెంకటేష్, మెత్క విజయ్‌కుమార్, ముక్కు శశిధర్, సహాయ కోశాధికారులుగా మైలవరపు వెంకటేష్, కందుకూరి విశ్వనాథ్‌లతో పాటు మరో 30 మంది సభ్యులు, సలహాదారులను ఎన్నుకున్నారు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు ఆకానపు రాజు, బాలేశ్వర్‌గుప్త, తిప్పయ్యగుప్త, అర్థం లక్ష్మయ్య, వేముల పాండురంగం, అలూరి నర్సింహులు, మేఘమాల, ఎదిరే పద్మ, పాలాది కృష్ణ, ఆలూరి రాజేశ్వరి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీజేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న తాలూకా జేఏసీ చైర్మన్ ముకుంద

దోమ: టీజేఏసీ దోమ మండల నూతన కార్యవర్గాన్ని పరిగి తాలూకా జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. మండల చైర్మన్‌గా లక్ష్మణ్, కన్వీనర్‌గా వెంకట్, కోశాధికారిగా శ్రీనివాస్, సుభాష్‌చంద్రబోస్, కో చైర్మన్‌గా గణేష్,రవిబాబు, హరిబాబులను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నియోజకవర్గ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలంగాణ ఉద్యమ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాములు, మొగులయ్య పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మూత్రశాలలు నిర్మించండి



కుల్కచర్లలోని ప్రధాన చౌరస్తాలో మూత్రశాలలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజల ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పంచాయతీ అధికారులు తక్షణం స్పందించి ప్రధాన చౌరస్తాలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

- శ్రీనివాస్ కుల్కచర్ల

గొర్రెలకు బీమా కల్పించాలి



ప్రభుత్వం గొల్ల కురుమల జీవనోపాధికి గొర్రెలను పంపిణీ చేస్తున్నది. కాని అవి మృతి చెందితే బీమా రావడం లేదు. బీమా చేసిన ఉపయోగం లేకుండా పోతోంది. గొర్రెల మృతి చెందడంతో చాలా నష్టం వస్తోంది. మృతి చెందిన గొర్రెలకు బీమా సౌకర్యం వచ్చే విధంగా చూడాలి.

- బాలయ్య కామునిపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



హలో: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఇ..ఈ: భవానీ 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఎంసీఏ: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

ఆధ్యాత్మిక చింతనతో ఆత్మశుద్ధి



పూజాకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



హారతి ఇస్తున్న పూజారి

పూడూరు: ఆధ్యాత్మిక చింతనతో ఆత్మశుద్ధి జరుగుతుందని ఆధ్యాత్మిక సేవా మండలి ప్రతినిధి బోగేష్ పంతులు అన్నారు. ఆదివారం ఎన్కెప ల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో ప్రతి అంశాన్ని భగవం తునికి అనుసంధానం చేయడం వల్ల మనిషిలో పవిత్రత ఏర్పడి సత్ఫ లితాలు కలుగుతాయన్నారు. కాశీ నుంచి తెచ్చిన శివలింగాలకు 500 కేంద్రాల్లో నిత్యపూజలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్, ఎంపీటీసీ సభ్యుడు సురేందర్, సమితి ప్రతినిధి ప్యాట మల్లేశం, రవిపంతులు, విక్రం, రమేష్, లాల్‌రెడ్డి, అయ్యప్ప దీక్షాధారులు పాల్గొన్నారు.

ముదిరాజ్ యువసేన కార్యవర్గం ఎంపిక

పరిగి:

మండల పరిధిలోని రాఘవాపూర్‌లో ఆదివారం ముదిరాజ్ యువసేన కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ముదిరాజ్‌ల హక్కులు, సమస్యలు తదితర అంశాలను చర్చించారు. అనంతరం ఆ గ్రామ ముదిరాజ్ యువసేన నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాఘవాపూర్ ముదిరాజ్ యువసేన నూతన కమిటీ అధ్యక్షుడిగా బి. రాములు, ప్రధాన కార్యదర్శిగా బి. ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా గోపాలకృష్ణ, కోశాధికారిగా రాంచంద్రయ్య, కార్యదర్శులుగా రాములు, నవీన్‌కుమార్, అరుణ్‌కుమార్, మల్లేష్‌లతో పాటు మరో 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ యువసేన పరిగి మండల ప్రధాన కార్యదర్శి బాబు, మండల కార్యదర్శులు నవీన్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



రాఘవాపూర్ ముదిరాజ్ యువసేన నూతన కమిటీ

నిర్మాణం పూర్తయ్యేనా?.. వైద్యం అందేనా?

- అసంపూర్తిగా భవన నిర్మాణం
- బీరోల్ పశు వైద్య ఉప కేంద్రం తీరు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

బంట్వారం:

కోట్‌పల్లి మండలంలోని బీరోల్‌లో మూడేళ్లుగా పశు వైద్య ఉపకేంద్ర నిర్మాణం అసంపూర్తి గానే ఉంది. దీంతో స్థానికంగా పశువులకు వైద్యం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పక్కా భవన నిర్మాణం కోసం మూడేళ్ల కిందట రూ.7 లక్షల నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు స్లాబ్ వరకు పనులు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నా, వాటిని పట్టించుకోవడంలేదు. స్లాబ్, కలరింగ్, తలుపులు, కిటికీలు బిగించనేలేదు. విద్యుత్ మీటరు కూడా పెట్టించలేదు. పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప కేంద్రం పూర్తి కాకపోవడంతో గ్రామంలోని పశువులకు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో చేసేదేలేక పంచాయతీ భవనంలో పశువులకు వైద్యం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



బీరోల్‌లో అసంపూర్తిగా పశు వైద్య ఉప కేంద్రం

వెంటనే పూర్తి చేయాలి

పశు వైద్య ఉపకేంద్రం భవనం కోసం నిధులు మంజూరైనా ఎలాంటి ప్రయోజనంలేదు. మూడేళ్లుగా పూర్తి చేయకపోవడం విచారకరం. ఫర్నిచర్ ఇతర వసతుల కోసం అదనంగా మరో రూ1.60 లక్షలు కావాల్సి వచ్చాయి. ఎక్కడా వాటిని కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి.

– తలారి రాజు, ఉప సర్పంచ్, బీరోల్



న్యూస్ బాక్స్

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మర్పల్లి: మండల కేంద్రంలోని నీలశిరి స్వామి ఇంట్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 మంది అయ్యప్ప స్వాములు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాటలు పాడుతూ పూజలు చేశారు. 18 మెట్లపై దీపాలు వెలిగించి గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రవీందర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, బస్వరాజ్, ప్రవీణ్ గౌడ్, రాజుగౌడ్, కత్తి స్వాము లు రాజు, గణేష్, రమేష్, నరేందర్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలి: టీడీపీ

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని టీడీపీ మండల అధ్యక్షుడు సిరాజోద్దీన్ డిమాండ్ చేశారు. మండలంలోని ఇజ్రాచిట్టంపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ముప్పై ఏళ్ల కిందటే మండలంలో పాల శీతలీకరణ కేంద్రం ఉండేదని, ప్రస్తుతం నిరాధరణకు గురైందని, దీంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ఇంటికో గేదెను అందిస్తామని ప్రకటించిందన్నారు. మదర్ డెయిరీకి చెందిన స్థలం ఉందని అందులో పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

బంట్వారం: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు బంట్వారం సర్పంచ్ చంద్రకళ తెలిపారు. తన పదవీ కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, వీధి లైట్లు, తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధిలో మరింతగా ముందుకు వెళతామన్నారు. దాదాపు తన నాలుగున్నరేళ్ల పదవీ కాలం సంతృప్తికరంగా ముగిసిందన్నారు.

వింత ఆకారంలో లేగదూడ జననం



ధారూరు: మండలంలోని మోమిన్‌కలాన్‌లో ఓ రైతుకు చెందిన గేదె వింతైన దూడకు జన్మనిచ్చింది. ఆ దూడ జన్మించిన వెంటనే మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కోటపు మణెయ్య గేదె శనివారం అర్ధ రాత్రి ఓ దూడకు జన్మనిచ్చింది. నిశితంగా దానిని పరిశీలించిన రైతు దూడకు రెండు ముఖాలు, ఆరు కాళ్లు, నాలుగు చెవులు, నాలుగు ముక్కులు ఇలా అవయవాలు ఉండడంతో అవాక్కయ్యాడు. ఆదివారం ఉదయం ఈ విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు, రైతులు తండోపతండాలుగా వచ్చి మృతి చెందిన దూడను చూసి ఆశ్చర్యపోయారు. గేదె దూడకు జన్మనివ్వడం, దూడ అవయవాలను చూసిన వారంతా కలికాలమని వాపోవడం గమనార్హం.

జోరుగా కేకుల విక్రయాలు



ధారూరు: నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో కేక్‌లు, క్యాండిల్స్, ఇతర సామగ్రిని వ్యాపారులు ఆదివారం భారీగా విక్రయించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు, మహిళలు వేడుకల కోసం వీటిని కొనుగోలు చేశారు. గతేడాది వరకు ధారూరులో కేక్‌ల విక్రయాలు లేవు. ప్రస్తుతం మూడు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లో ఇళ్ల వద్ద, బహిరంగ ప్రదేశాలు, పొలాల్లోని ఖాళీ స్థలాల్లో టెంట్లు వేసి, డీజే సౌండ్లతో ఆటా, పాటలతో ఉల్లాసంగా అర్ధ రాత్రి వరకు గడిపారు.



న్యూస్‌బాక్స్

'మత్స్యకార మహాగర్జన'ను జయప్రదం చేయండి



మహాసభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘం నాయకులు

తాండూరు టౌన్ : ఈనెల 5, 6 వ తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించనున్న మత్స్యకార మహాగర్జనను జయప్రదం చేయాలని మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ప్రతినిధులు ఆదివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. మత్స్య వృత్తి రక్షణ, మత్స్యకారుల సంక్షేమం, సామాజికాభివృద్ధి కోసం నిర్వహించనున్న ఈ మహాసభలో రాష్ట్ర నలుమూలల నుంచి సంఘం ప్రతినిధులు హాజరవుతారన్నారు. కావున మత్స్యకార్మికులంతా సంప్రదాయబద్ధంగా వలలు, బుట్టలు, వృత్తి పరికరాలతో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లప్ప, రాము, నర్సిములు, ఆంజనేయులు, శేఖర్, మల్లేశం, రాంచందర్ ఉన్నారు.

ఆలయానికి స్థలం కేటాయించండి

కొడంగల్: పట్టణంలో ఆయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్లు అయ్యప్ప స్వామి సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కొడంగల్ శివారులో ఉన్న తాండూరు, కోస్గి, పరిగి పట్టణాల్లో ఆయ్యప్ప స్వామి ఆలయాలు ఉన్నట్లు తెలిపారు. కొడంగల్‌లో మాత్రం ఇప్పటివరకు దేవాలయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాల్లో వందల మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరిస్తున్నారని, ఈనేపథ్యంలో వెంటనే ఆలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మంత్రిని కోరారు. ప్రభుత్వం, దాతలు, భక్తులు అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు కోరారు.

హరిహర సుతనే.. శరణమయ్యప్ప

తాండూరు: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం వైభవంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత, సంపత్‌కుమార్ దంపతులు పడిపూజ నిర్వహించారు. అయప్పస్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విగ్రహానికి పంచామృతాభిషేకం, గంధాభిషేకం, పుష్పాభిషేకం, అయ్యప్పస్వామి సహస్త్ర నామ పరాయణం చేశారు. అనంతరం స్వామి వారికి మహా నైవేద్యం, మహామంగళ హారతి, పద్దెనిమిది మెట్ల పూజ కార్యక్రమాలు జరిగాయి. రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములు భిక్ష స్వీకరించగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ వీరమణి, మున్సిపల్ కౌన్సిలర్లు బొప్పి అంజలి, పరిమళ, లింగదల్లి రవికుమార్, శ్రీనివాస్, అరవింద్, టీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు శకుంతల దేశ్ పాండే, నాయకులు శుభప్రద్ పటేల్, ప్రభకర్‌గౌడ్, పూజారి పాండు, కృష్ణ ముదిరాజ్, కోర్వార్ నగేశ్ తదితరులు ఉన్నారు.



అభిషేకం చేస్తున్న చైర్‌పర్సన్ దంపతులు



పూజలు చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి





అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ చేస్తున్న స్వాములు

రోహిత్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు ఉపసంహరించాలి

డీఎస్పీని కలిసి దళిత సంఘాల నాయకుల వినతి

తాండూరు రూరల్: యంగ్ లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డిపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం డీఎస్పీ రామచంద్రుడికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల ఉచ్చులో పడి దళిత సోదరులు అన్యాయవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా రోహిత్‌రెడ్డి ప్రజాసేవ చేస్తున్నారని తెలిపారు. ఒక ఎమ్మెల్యే అభ్యర్థిపై ఓర్వలేక కొందరు నాయకులు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఒత్తిళ్లతో రోహిత్‌రెడ్డిపై బిజ్వార్ గ్రామ సర్పంచ్ సాయిలు పెట్టిన కేసు అన్యాయమని తెలిపారు. దళితుల అభివృద్ధికి రోహిత్‌రెడ్డి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. పోలీసులు కూడా నిజ నిర్ధారణ చేయకుండా వెంటనే కేసులు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు.



డీఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న దళిత సంఘాల నాయకులు

డీఎస్పీని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు పటేల్ కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అరవింద్‌కుమార్, టీ–మాస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్కయ్య, బీసీ సంఘం అధ్యక్షుడు బసయ్య, కేఎన్‌పీఎస్ డివిజన్ అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు అంతారం ప్రకాశ్, మల్లప్ప, రాములు, నర్సిములు, వెంకటయ్యఉన్నారు.



వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00,
2.00, 6, 9.00
ఇఈః: శ్రీనివాస: 11.00, 2.00,
6.00, 9.00
నెపోలియన్: శివశక్తి:
11.00, 2.00, 6.00, 9.00

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడంగల్: పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నీలి కులస్తుల క్యాలండర్‌ను పట్టణ సర్పంచ్ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్ ఆవిష్కరించారు. నీల కుల కమిటీని మొదటిసారి ఏర్పాటు చేసిన సంఘం క్యాలెండర్‌ను ముద్రించింది. సర్పంచ్‌ను ఆహ్వానించి తమ సమస్యలను తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. నీలి కులస్తుల కోసం కమ్యూనిటీ భవనం ప్రభుత్వం నుం చి మంజూరు చేయిస్తానని హామీ సంఘం అధ్యక్షుడు మేడిపల్లి చంద్రప్ప, ఉపాధ్యక్షుడు దుబ్బాస్ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి కిష్టయ్య, వార్డు సభ్యులు జగదీష్, నర్సింగ్‌రావు, టీఆర్‌ఎస్ నాయకులు మురహరి వశిష్ట, నాయకులు నగేష్, ఆనంద్, అశోక్, ఆనంద్ పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా అల్లాపూర్



మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. తాండూరు–చించోలి ప్రధాన రోడ్డు నుంచి అల్లాపూర్ గ్రామానికి వెళ్లేదారి చెత్తాచెదారంతో నిండిపోయింది. గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం ఉంటే గ్రామంలో ఇంకెంత ఉంటుంది. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి వెళ్లే మార్గంలో చెత్తను చూసిన గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

– తాండూరు రూరల్:

నారాయణపూర్‌లో శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి గ్రామస్తులు ఆదివారం భూమిపూజ చేశారు. గ్రామంలోని గొల్లబండ వద్ద విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారు. ఈ సందర్భంగా యంగ్ లీడర్స్ నియోజకవర్గ ప్రతినిధి తలారి యాదప్ప మాట్లాడుతూ.. యంగ్ లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, గ్రామస్తులు కేశవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుర్వ వెంకటప్ప, వడ్ల బిచ్చన్న, యాదప్ప, శివాజీ సంఘం సభ్యులు తలారి శ్రీనివాస్, ఆనంద్, వై.శ్రీనివాస్, హరిప్రసాద్, నాగరాజు, మల్లేశ్, అంబదాస్, చంద్రశేఖర్, విష్ణు, వెంకట్రాములు, ఎన్.శ్రీనివాస్, శివకుమార్, రాజు ఉన్నారు.

సమస్యల పరిష్కారమే జేఏసీ లక్ష్యం

దౌల్తాబాద్: ప్రజా సమస్యల పరిష్కారమే టీజేఏసీ లక్ష్యమని ఆ సంఘం నియోజకవర్గ చైర్మన్ అంగడిరాయిచూర్ కిష్టప్ప పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఈర్లపల్లిలో గ్రామ టీజేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన జేఏసీ స్వరాష్ట్రంలోనూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని చెప్పారు. స్వరాష్ట్రంలో ఏళ్లు దాటినా ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ పులేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామ టీజేఏసీ గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, అధ్యక్షుడిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా అశోక్, శ్రీకాంత్, కార్యదర్శులుగా రాజు, ఖజాను ఎన్నుకున్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

లోకల్ వాయిస్

ఏటీఎంలో డబ్బుల్లేవ్



తాండూరుతో పాటు మండలంలోని కరన్‌కోట్, మల్కాపూర్‌లో ఏటీఎంలలో ఎప్పుడూ డబ్బులు ఉండడం లేదు. దీంతో నగదు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. బ్యాంకు అధికారులు స్పందించి ఏటీఎంలో డబ్బులు పెట్టాలి. డబ్బులు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంకర్లు స్పందించి సమస్యను పరిష్కారించాలి.

– రఘునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ, మల్కాపూర్

రోడ్డు బాగు చేయాలి



మండల పరిధిలోని సిరిగిరిపేట్ రోడ్డు అధ్వానంగా మారింది. మొయిన్ రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే రహదారి అక్కడక్కడ గుంతలమయమైంది. వాహనదారులతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. వెంటనే చర్యలు తీసుకోవాలి.

– సుధాకర్‌రెడ్డి, సిరిగిరిపేట్

ఆదర్శంగా ఉద్దండాపూర్

పచ్చదనంతో గ్రామం కళకళ
ఎస్‌ఐ రేణుకారెడ్డితో సహకారంతో
పరిశుభ్రతకు మారుపేరుగా

తాండూరు రూరల్: మండల పరిధిలోని ఉద్దండాపూర్ గ్రామంంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. కర్ణాటక సరిహద్దుకు సమీపంలోని ఈ ఊరి చుట్టూ అటవీ ప్రాంతం ఆవరించి ఉంది. తాండూరుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పంచాయతీ అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామం మధ్యలో పంచాయతీ కార్యాలయ భవనం ఉంది. ఇందులో రకరకాల చెట్లు, పూల మొక్కలు చూపరులను అలరిస్తున్నాయి. రెండేళ్ల క్రితం స్వచ్ఛ భారత్‌లో భాగంగా కరన్‌కోట్ ఎస్‌ఐ రేణుకారెడ్డి తమ సిబ్బందితో వచ్చి గ్రామంలో మొక్కలు నాటారు. సర్పంచ్ శివరాజ్ వీటిని కంటికి రెప్పలాగా కాపాడుకుంటూ వచ్చారు. అవి పెరిగి పెద్దవడంతో గ్రామంలో చల్లని వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోలతో పంచాయతీ కార్యాలయాన్ని సుందరంగా అలంకరించారు. తన సొంత డబ్బులతో ఈ పనులు చేయించిన సర్పంచ్‌ను స్థానికులు అభినందిస్తున్నారు.



ఉద్దండపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం



ఆహ్లాదం పంచుతున్న పూల మొక్కలు



పంచాయతీ కార్యాలయంలో మొక్కల పెంపకం



కార్యాలయంలో జాతీయ నాయకుల చిత్రపటాలు

మూడేళ్లైనా ముడిపడదా?

- అసంపూర్తిగా భవన నిర్మాణం
- బీరోల్ పశు వైద్య ఉప కేంద్రం తీరు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని బీరోల్‌లో మూడేళ్లుగా పశు వైద్య ఉపకేంద్ర నిర్మాణం అసంపూర్తిగానే ఉంది. దీంతో స్థానికంగా పశువులకు వైద్యం అందక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పక్కా భవన నిర్మాణం కోసం మూడేళ్ల కిందట రూ.7 లక్షల నిధులు మంజూరయ్యాయి. అప్పట్లో పనులు చేపట్టిన గుత్తేదారు స్లాబ్ వరకు పనులు చేసి చేతులు దులుపుకొన్నారు. ఇంకా చేయాల్సిన పనులు చాలానే ఉన్నా, వాటిని పట్టించుకోవడంలేదు. స్టోన్స్, కలరింగ్, తలుపులు, కిటికీలు బిగించనేలేదు. విద్యుత్ మీటరు కూడా పెట్టించలేదు. పంచాయతీ రాజ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నే పనులు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉప కేంద్రం పూర్తి కాకపోవడంతో గ్రామం లోని పశువులకు వైద్యం అందక ఇబ్బంది పడుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో చేసేదేంలేక పంచాయతీ భవనంలో పశువులకు వైద్యం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



బీరోల్‌లో అసంపూర్తిగా పశు వైద్య ఉప కేంద్రం

వెంటనే పూర్తి చేయాలి

పశు వైద్య ఉపకేంద్రం భవనం కోసం నిధులు మంజూరైనా ఎలాంటి ప్రయోజనంలేదు. మూడేళ్లుగా పూర్తి చేయకపోవడం విచారకరం. ఫర్నిచర్ ఇతర వసతుల కోసం అదనంగా మరో రూ1.60 లక్షలు కావాల్సి వచ్చాయి. ఎక్కడా వాటిని కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరిపించాలి. భవన నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలి.



– తలారి రాజు, ఉప సర్పంచ్, బీరోల్

జోరుగా కేకుల విక్రయాలు



కేక్‌లను విక్రయిస్తున్న వ్యాపారి

ధారూరు: నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలో కేక్‌లు, క్యాండిల్స్, ఇతర సామగ్రిని వ్యాపారులు ఆదివారం భారీగా విక్రయించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు, మహిళలు వేడుకల కోసం వీటిని కొనుగోలు చేశారు. గతేడాది వరకు ధారూరులో కేక్‌ల విక్రయాలు లేవు. ప్రస్తుతం మూడు దుకాణాల్లో విక్రయిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను గ్రామాల్లో ఇళ్ల వద్ద, బహిరంగ ప్రదేశాలు, పొలాల్లోని ఖాళీ స్థలాల్లో టెంట్లు వేసి, డీజే సౌండ్లతో ఆటా, పాటలతో ఉల్లాసంగా అర్ధరాత్రి వరకు గడిపారు. ఆ తర్వాత కేక్‌లను కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.



ధారూరులోని ఓ బేకరీలో కేక్‌లను కొనుగోలు చేస్తున్న మహిళలు





హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00

ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



మక్కలు నేలపాలు

నవాబుపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యసాయ సహకార సంఘంలో కొనుగోలు చేస్తున్న మక్కలు పూర్తిగా నేల పాలవుతున్నాయి. ప్రభుత్వం చిరిగిన బార్దాన్ (సంచులు)ని పంపడంతోనే సంచుల నుంచి మక్కలు కారిపోతున్నాయి. నాణ్యత లేని, చిరిగిన సంచులు పంపుతున్నారు. తద్వారా ప్రభుత్వానికి నష్టం కలుగుతోంది. అధికారులు స్పందించి నాణ్యత కలిగిన సంచులు పంపాలని రైతులు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మర్పల్లి: మండల కేంద్రంలోని నీలిశిరి స్వామి ఇంట్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 మంది అయ్యప్ప స్వాములు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పాటలు పాడుతూ పూజలు చేశారు. 18 మెట్లపై ద్వీపాలు వెలిగించి గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రవీందర్, మధుసుదన్ రెడ్డి, శ్రీనివాస్, బస్వరాజ్, ప్రవీణ్ గౌడ్, రాజుగౌడ్, కత్తి స్వాములు రాజు, గణేష్, రమేష్, నరేందర్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు


పూజలో పాటలు పాడుతున్న స్వాములు



పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలి: టీడీపీ

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని టీడీపీ మండల అధ్యక్షుడు సిరాజోద్దీన్ డిమాండ్ చేశారు. మండలంలోని ఇబ్రాచిట్టంపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ముప్పై ఏళ్ల కిందటే మండలంలో పాల శీతలీకరణ కేంద్రం ఉండేదని, ప్రస్తుతం నిరాధరణకు గుర్తైందని, దీంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ఇంటికో గేదెను అందిస్తామని ప్రకటించిందన్నారు. మోమిన్‌పేటలో మదర్ డెయిరీకి చెందిన స్థలం ఉందని అందులో పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, విజయ్‌కుమార్, గోపి, వసియోద్దీన్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

గ్రామాభివృద్ధే ధ్యేయం: సర్పంచ్

బంట్వారం: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు బంట్వారం సర్పంచ్ చంద్రకళ తెలిపారు. తన పదవీ కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె వివరించారు. సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, వీధి లైట్లు, తాగునీటి సరఫరాకు అంత్యంత ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారంతోనే అభివృద్ధిలో మరింతగా ముందుకు వెళుతామన్నారు. దాదాపు తన నాలుగున్నరేళ్ల పదవీ కాలం సంతృప్తికరంగా ముగిసిందన్నారు.

వింత ఆకారంలో లేగదూడ జననం


వింత ఆకారంగా జన్మించిన దూడ

ధారూరు: మండలంలోని మోమిన్‌కలాన్‌లో ఓ రైతుకు చెందిన గేదె వింతైన దూడకు జన్మనిచ్చింది. ఆ దూడ జన్మించిన వెంటనే మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు కోటపు మణెయ్య గేదె శనివారం అర్ధ రాత్రి ఓ దూడకు జన్మనిచ్చింది. నిశితంగా దానిని పరిశీలించిన రైతు దూడకు రెండు ముఖాలు, ఆరు కాళ్లు, నాలుగు చెవులు, నాలుగు ముక్కులు ఇలా అవయవాలు ఉండడంతో అవాక్కయ్యాడు. ఆదివారం ఉదయం ఈ విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు, రైతులు తండోప తండాలుగా వచ్చి మృతి చెందిన దూడను చూసి ఆశ్చర్యపోయారు. గేదె దూడకు జన్మనివ్వడం, దూడ అవయవాలను చూసిన వారంతా కలికాలమని వాపోవడం గమనార్హం.

ఇంటర్వ్యూ



యజ్ఞశ్రీ
ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్
అంశం: పాఠశాల నిర్వహణ



ప్రశ్న: మోడల్ స్కూల్లో ఏ తరగతి నుంచి ఏ తరగతి వరకు ఉంది?

జవాబు: నవాబుపేట మోడల్ స్కూల్లో 6 తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉంది.

ప్రశ్న: ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?

జవాబు: ఇంటర్ మొదటి సంవత్సరంలో 135 మంది, రెండో సంవత్సరంలో 93 మంది విద్యార్థులు ఉన్నారు.

ప్రశ్న: గతేడాది ఇంటర్‌లో ఎంత శాతం ఉత్తీర్ణత వచ్చింది?

జవాబు: గతేడాది 95 శాతం ఉత్తీర్ణత సాధించాం.

ప్రశ్న: ఈ ఏడాది ఎంత శాతం ఉత్తీర్ణత వచ్చే అవకాశం ఉంది?

జవాబు: ఈ ఏడాది ఇంటర్‌లో 100 శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేస్తున్నాం.

ప్రశ్న: ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా?

జవాబు: నిర్వహిస్తున్నాం. ఉదయం 7.30 నుంచి సాయంత్రం 7.30 వరకు పాఠశాల నడుపుతున్నాం. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: విద్యార్థులకు మీరిచ్చే సలహా?

జవాబు: విద్యార్థులు తప్పకుండా పాఠశాలకు రావాలి. ఉపాధ్యాయులు చెప్పేలా నడుచుకుంటే అభివృద్ధితో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు. ప్రణాళికా బద్ధంగా చదవాలి. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

– నవాబుపేట: